తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపూర్ జగన్ అధ్వర్యంలో గురువారం టీఏఎస్ఎస్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డా సునీల్ కుమార్ బాబు చేతుల మీదగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవ సమితి కార్యదర్శి దమ్మగల్ల మురహరి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు పంబాల దుర్గాప్రసాద్, డిఐసి సంగారెడ్డి అధికారి వెంకటయ్య, నాయకులు అఖిల్ నాయక్, వినోద్ కుమార్, ప్రవీణ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-పుల్కల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చెబుతున్న మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడమే తప్ప ఆచరణలో అది సాధ్యం కావడం లేదని ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆరోపించారు. గురువారం పుల్కల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎంతగానో బాగుపడతామని ఆశించిన ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముస్లిం మైనార్టీలకు చిన్నచూపు చూడడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామానికి చెందిన చాకలి కిష్టయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు. సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారు. కిష్టయ్య మృతికి సంతాపం తెలియజేస్తూ రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు రాంరెడ్డి,రాజు, మల్లారెడ్డి రవి,చాకలి శ్రీనివాస్, శేఖర్, జాంగా సత్యనారాయణ ఉన్నారు.

ఈటలకు ఘన స్వాగతం



నవతెలంగాణ జహీరాబాద్

మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు జహీరాబాద్ బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం జహీరాబాద్ మీదుగా కర్ణాటక రాష్ట్రానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బాల్‌రాజ్, పూల సంతోష్, విశ్వనాథయాదవ్, బంటు విశ్వనాథ్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-కంగ్టి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎంపీడీవో ముజఫరొద్దీన్ అన్నారు. బదిలీపై వెళ్తున్న బీంర పంచాయతీ కార్యదర్శి బల్‌రామ్‌కు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఏపీవో బసవరాజు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, బీంర సర్పంచ్ పాటిల్ గోదావరి, బసవరాజ్ పాల్గొన్నారు.

ఆధునీకరించిన పోలీస్‌స్టేషన్ ప్రారంభం



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నూతన పోలీస్‌స్టేషన్ ప్రజలకు మరింత సేవలు అదించాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. నూతనంగా ఆధునీకరించిన సిద్దిపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ శ్వేత, జెడ్పీ చైర్పర్సన్ రోజాశర్మతో కలిసి గురువారం మంత్రి ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది, అధికారులను మంత్రి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జడ్పిటిసి శ్రీహరి గౌడు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఏసిపి దేవారెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ కిరణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ యాదయ్య. గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధికి సహకరించాలి



నవ తెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసి ముందుకు రావాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ప్రణాళికాబద్ధంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ సుజాత, స్థానిక కౌన్సిలర్ బాశెట్టి కృష్ణతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్పన ఉపేందర్ రెడ్డి, చంద్రకళ గోపాల్ , కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లూరి యాదగిరి, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ప్రతిష్ఠకు భూమిపూజ



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ప్రతిష్ఠకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జెడ్పీ సమావేశం

- నిర్వాసితులు, ధరణీ భూ సమస్యలు
- నక్కవాగు ఇసుక దందా.. కంపెనీల కాలుష్యం
- యాసంగి సాగుకు నీరు, పంట రుణాలు
- కొత్త మండలాలకు అందని రూ.ఐదు లక్షలు
- హాజరు కానున్న మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. మూడు నెలల తర్వాత సమావేశం నిర్వహించనుండటంతో జిల్లా ప్రజలెదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చకు వచ్చే అవకాశముంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలపై చర్చించనున్నారు. తొలి ప్రాధాన్యతగా వ్యవసాయం, జిల్లా పంచాయతీ విభాగం, డీఆర్‌డీఏ, పంచాయతీరాజ్, రహదారులు, భవనాలు, విద్యుత్, విద్య వైద్యం, తాగు, సాగునీరు, పాడి పరిశ్రమ, మత్స్య విభాగాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలపై సభ్యులు చర్చించనున్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏ మేరకు అమలయ్యాయనే విషయంలోనూ టేకెన్ అండ్ యాక్షన్ రిపోర్టుపై ముందుగా చర్చిస్తారు. ఆ తర్వాత ముఖ్యమైన అంశాలపై తీర్మానాలు చేసిన తర్వాత చర్చను జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ అధ్యక్షతన ఎజెండా అంశాలపై సభ్యులు చర్చించనున్నారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీపీలతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీబీ చైర్మన్‌తో పాటు మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ ఇతర అన్ని విభాగాల అధికారులు పాల్గొననున్నారు.

గత నిర్ణయాల అమలు

మూడు నెలల కింద జరిగిన జెడ్పీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి రెవెన్యూ విభాగంలో జరుగుతున్న అవినీతి ముఖ్యమైనది. ధరణీ పోర్టల్, భూ సమస్యలకు సంబంధించి పరిష్కరించడంలో తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది అవినీతిపై ఆధారాలతో సహా సభలో సభ్యులు చర్చకు పెట్టారు. వెనువెంటనే రంగంలోకి దిగిన కలెక్టర్ ఎ. శరత్ రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాలు, కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల సూపరింటెండెంట్లను ఒకే సారి బదిలీ చేశారు. ఆరోపణలు వచ్చిన తహసీల్దార్లను దూర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఆ తర్వాత అన్ని మండలాల తహసీల్దార్లు, డీటీలు, ఆఫీస్ సిబ్బందిని కలెక్టరేట్‌కు రప్పించారు. మొత్తం భూ రికార్డులు తెప్పించి వచ్చిన దరఖాస్తుల్ని పరిష్కరించాలని ఆదేశించారు. కొంత మేరకు దరఖాస్తులకు మోక్షం లభించినా పూర్తికాలేదు. క్షేత స్థాయిలోనే ఫీల్డ్‌లో విచారించి భూ సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించారు. ఇంత వరకు బాగానే ఉంది. ఆ తర్వాత రెవెన్యూ కార్యాలయాలు పాత పద్దతిలోకి వెళ్లిపోయాయనే విమర్శలున్నాయి. ప్రజలు భూ సమస్యలతో తహసీల్ కార్యాలయాలకు వెళ్తే పట్టించుకోకపోవడం లేదంటే డబ్బులు డిమాండ్ చేస్తుండడంతో తిరిగి సంగారెడ్డి కలెక్టరేట్ ప్రజావాణికి బారులు తీరుతున్నారు. ధరణి పోర్టర్ వల్ల తలెత్తిన భూ సమస్యల్ని పరిష్కరించకపోవడం వల్ల జనం ఇబ్బందులు పడుతున్నారు. ఒక తహసీల్దార్ సస్పెండ్ అయినా తీరు మారలేదనే చర్చ ఉంది. కొత్తగా ఏర్పడిన మండలాలకు రూ.5 లక్షల చొప్పున నిధులిస్తామని మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. మూడు నెలలైనా ఒక్క పైసా ఇవ్వలేదు.



నిర్వాసితుల గోడుపై చర్చ జరిగేనా?

జిల్లాలో త్రిపుల్‌ఆర్‌తో పాటు పరిశ్రమలు, రహదారులు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇతర అవసరాల కోసం పెద్ద ఎత్తున భూ సేకరణ జరుగుతోంది. వేలాది మంది రైతులు నిర్వాసితులవుతున్నారు. త్రిపుల్‌ఆర్‌లో సంగారెడ్డి, కొండాపూర్ రైతుల భూములు పోతున్నాయి. భూసేకరణ ఆపాలని రైతులు ఆందోళనలు చేశారు. వీరికి మార్కెట్ ధరలో సగమైనా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. జిన్నారం మండలంలో 510 ఎకరాల చిన్న సన్నకారు రైతుల భూముల్ని పరిశ్రమల కోసం సేకరిస్తున్నారు. రైతులు రెండు నెలలుగా ఆందోళనలు చేస్తున్నా సమస్యను పట్టించుకోవడంలేదు. కంది మండలంలోని ఎర్దనూర్‌లో 70 కుటుంబాలకు చెందిన సాగు భూముల్ని మైనింగ్‌కు కేటాయించారు. అక్కడి రైతులు న్యాయం కోసం పోరాడుతున్నారు. హత్నూర మండలంలోని బోర్పట్లలో పేదల భూముల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లు కడుతున్నారు. నందీశ్వర్ అనే వ్యక్తి తమ భూమి పోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇసుక దందా.. కంపెనీల పొల్యూష్యన్

నక్కవాగుతో పాటు చుట్టుపక్కల ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వాగులోంచి అనుమతి లేకుండానే ఇసుత తోడేస్తున్నారు. సంగారెడ్డి, హత్నూర, కంది మండలాల్లో ఇసుక పిల్టర్లు పెట్టి కృత్రిమ ఇసుక తయారు చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజలు పోరాడారు. మైనింగ్ అధికారులు తనిఖీల కోసం వెళ్లితే వాళ్లపైనే ఇసుక మాఫీయా దాడి చేసింది. అధికార పార్టీ అండ ఉండడం వల్లనే ఇసుక అక్రమ రవాణా దంగా సాగుతోంది. వీటిపై జెడ్పీలో కఠిన నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కంపెనీలు వెదజల్లే కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యం పాడవుతుంది. హత్నూర్ మండలంలో రసాయన కంపెనీల పొల్యూషన్ వల్ల విద్యార్థులు వ్యాధుల పాలై హైకోర్టును ఆశ్రయించారు. కొండాపూర్‌లో 11 టైర్ల కంపెనీల పొల్యూషన్ వల్ల వందలాది ఎకరాల్లో పంటలు పాడవుతున్నాయి. ఐడీఎ బొల్లారం, పటాన్‌చెరు, అమీన్‌పూర్, గుమ్మడిదల వంటి ప్రాంతాల్లో కాలూష్య నియంత్రణలో అధికారులు విఫలమవుతున్నారు. వీటిపై చర్చించాల్సి ఉంది.



యాసంగి సాగు కోసం సింగూరు నీటి విడుదల, విద్యుత్ సరఫరా, పంట రుణాలు, ఎరువులు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి. విద్యా శాఖలో మన ఊరు-మన బడి లక్ష్యం నీరుగారుతోంది. ఈ వారంలో 100 స్కూల్స్‌లో పనులు పూర్తి చేసి ప్రారంభించాలి. ఆరు నెళ్లు పూర్తయ్యి 50 శాతం పనులే జరిగాయి. వైద్య రంగంలోనూ పీహెచ్‌సీలు, ఏరియా, కమ్యూనిటీ, జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగు పడాలి.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

- మెదక్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి
- పీజీ కళాశాలకు లెక్చరర్స్ కేటాయించాలి
- ఎత్తివేసిన కోర్సులను తిరిగి ప్రారంభించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కరాములు

నవ తెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా ధరణిలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కరాములు అన్నారు. మెదక్ జిల్లా సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధరణి వచ్చిన తర్వాత సాధారణ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మండిపడ్డారు. ధరణి మూలంగా సొంత



కుటుంబ సభ్యులు ఎవరైనా మరణిస్తే పౌతి చేసుకోవడానికి డబ్బులు కట్టే దుస్థితి ఏర్పడుతోందన్నారు. అనేక మంది రైతుల భూములు ఎక్కువ తక్కువ వచ్చాయని సరిచేసుకోవడానికి తహసీల్దార్ కార్యాలయం వెళితే మీ సేవ వెళ్లమంటారని, అక్కడ మాకు ఆప్షన్ చూపించట్లేదని, తాము ఏం చేయలేమని చెప్పడంతో సాధారణ రైతులు ఆందోళన చెందాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు ఉపయోగకరమైన ధరణి తప్ప సాధారణ రైతులకు ఎలాంటి ఉపయోగంలేదని తెలిపారు. మెదక్ జిల్లాలో 22 మండలాలు, 4 మున్సిపాలిటీలు ఉన్నపటికీ కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ లేదని మండిపడ్డారు. కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఉన్నా మెరుగైన వైద్యం అందక రోగాలతో కొట్టుమిటాడుతూ మరణిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంగా కార్మికులకు అందుబాటులో ఉండేందుకు ఈఎస్ఐ హాస్పిటల్ తప్పనిసరిగా నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రధాన బాధ్యతల్లో ఒకటి విద్య రంగాన్ని కాపాడటమన్నారు. జిల్లాలో విద్య అందకపోవడంతో అనేక మంది పేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఒకే ఒక పీజీ కళాశాల నర్సాపూర్‌లో ఉన్నప్పటికీ దానికి సొంత భవనం లేదన్నారు. భవనం లేదనే పేరుతో ఇప్పటికే రెండు కోర్సులు ఎత్తివేశారన్నారు. ఒకే ఒక లెక్చరర్‌తో కళాశాల నడవడమంటే పూర్తిగా విద్యార్థులను చదువుకు దూరం చేయడమే అన్నారు. నర్సాపూర్‌లో ఉన్న పీజీ కళాశాలకు నూతన భవనం నిర్మించి రెగ్యులర్ లెక్చరర్స్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నర్సమ్మ, మహేందర్‌రెడ్డి, బస్వరాజు, మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆకలి కేకలపోరు నిరసన నిద్ర

నవతెలంగాణ-సంగారెడ్డి

సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమ్య, నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్లేట్స్ పట్టుకొని ఆకలి కేకలు పోరు నిరసన నిద్ర కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లేట్లు పట్టుకొని నిరసన చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు మాత్రం మెస్ చార్జీలు పెంచడం లేదని తెలిపారు. ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ ఇస్తున్నామని చెప్తున్నా... మూడు సంవత్సరాల ప్యాకెట్ మనీ రాని పరిస్థితి ఉందన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రతి



సంవత్సరం మెనూ తగ్గిస్తూ చాలీచాలని ఆహారంతో కనీసం కనీసం పౌష్టిక ఆహారం పెట్టలేని పరిస్థితి ఉందన్నారు. బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు లేక చలితో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం ఎస్సీ డిపార్ట్మెంట్‌కు రెగ్యులర్ డీడీ లేని పరిస్థితి ఉందన్నారు. అనేక వార్డెన్ పోస్టు ఖాళీగా ఉండి ఇన్చార్జి వార్డెన్లా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. గురుకులాల్లో రోజురోజుకీ ఫుడ్ పాయిజన్ ఐ అనేకమంది విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం పట్టీ పట్టనట్టే వ్యవహరిస్తోందన్నారు. హాస్టల్ విద్యార్థులకు రూ.3 వేల మెస్ చార్జీలు పెంచాలన్నారు. ప్రతి విద్యార్థికి సకాలంలో ప్యాకెట్ మనీ ఇవ్వాలన్నారు. బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు



దుప్పట్లు పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రొళ్ల మహేష్, సాక్షి, రేణు, శ్రీకాంత్, పాండు, నిఖిత విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన ఆకలి కేకలు పోరు నిరసన నిద్రలో పాల్గొన్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అరెస్టు చేయడం కాదు హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాదంలో పండ్ల దుకాణాల దగ్ధం

నవ తెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని మెదక్ రోడ్డులో గురువారం తెల్లవా రుజామున సుమారు మూడు గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదానికి రెండు స్వెటర్ల షాపు, పండ్ల దుకాణాలు, 6 తోపుడు బండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. పానీపురి షాప్ పాక్షికంగా దగ్ధమైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని రిలియన్స్ డిజిటల్ షాపు పక్కన సిద్దరాజ్ స్వెటర్ల దుకాణం, మహ్మద్ షఫీ పండ్ల దుకాణం, నర్సింలు పానీపురి బండి నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి వ్యాపారం ముగించుకుని ఇంటివెళ్లారు. గురువారం తెల్లవారుజామున షాపులకు నిప్పంటుకుంది. స్వెటర్ల షాప్‌లో నిద్రిస్తున్నవారిని లేపి మంటలార్పేందుకు ప్రయత్నించారు. మంటలు భారీ స్థాయిలో ఎగిసి పడటంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైరింజన్‌తో మంటలను ఆర్పారు. ఈ సంఘటనలో స్వెటర్ల షాప్, పండ్ల దుకాణం పూర్తిగా దగ్గమయ్యాయి. ప్రక్కనే ఉన్న పానీపూరీ షాపులో కూర్చీలు మంటల్లో కాలిపోయాయి. అగ్ని ప్రమాద ఘటనలో రూ.10 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

మోతిమాత జాతర ప్రారంభం

నవ తెలంగాణ-జహీరాబాద్



ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద మోతీ మాత జాతర అంగరంగ వైభవంగా గురువారం ప్రారంభమైంది. చుట్టుపక్కల 11 తండాల నుంచి ప్రముఖులు జెండాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని గుడారాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ నెల 6న మధ్యాహ్నం ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు మోతిమాతను దర్శించుకోనునారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో మొగడంపల్లి జడ్పీటీసీ అరుణ విజయ మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటరెడ్డి, మోతిమాత చైర్మన్ రామ్ శెట్టి, కార్యదర్శి దేవిడస్, డీసీసీ డైరెక్టర్ కిషన్ పవర్, గోపల్, సర్పంచ్ ఉమేష్ లాల్ కేసు నాయక్ శంకర్ నాయక్, ఈశ్వర్ రెడ్డి, నామ రవి కిరణ్, రూప్ సింగ్,శేఖర్ కిషన్, చందర్, షకీల్, తుకరం, కిరు, సంజీవ్, తులిసిరం, అర్జున్, నారాయణ్, హీరూ, నను సింగ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కదిలిన అధికార యంత్రాంగం

- ప్రభుత్వ భూముల్లోని పాకలను యంత్రాలతో తొలగింపు
- గూడెంలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను తొలగించడానికి ఎట్టకేలకు గురువారం ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. గ్రామ శివారులోని 321 సర్వే నంబర్‌లో కొందరికి గతంలో ప్రభుత్వం భూములందజేసింది. భూమిని పొందిన లబ్ధిదారులను ఆసరాగా చేసుకుని గ్రామంలోని మరికొందరు ప్రభుత్వ భూముల్లో మూగజీవాలకు పాకలను ఏర్పాటు చేసి పెద్ద పెద్ద బండ రాళ్లతో ప్రహరీ నిర్మించి ఆక్రమించుకున్నారు. దీంతో గ్రామంలోని ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు స్థలభావం వల్ల గత కొన్నేళ్లుగా ఆటంకం ఏర్పడుతూనే ఉంది. ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను పోలీసుల బందోబస్తు మధ్య మండల అధికారులు యంత్రాల సహాయంతో తొలగించి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూముల్లో తక్షణ చర్యలు చేపట్టి భూమిని స్వాధీనం చేసుకున్న అధికార యంత్రాంగంపై మండలంలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం ఇదే స్ఫూర్తిని కొనసాగించి మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో అక్రమణకు గురైన ప్రభుత్వ భూములను రక్షించాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నో ఎండ్లుగా భూమిలో మూగజీవాలకు పాకలను ఏర్పాటు చేసుకున్నాం.పాకలను తొలగించడానికి కొంత గడువివ్వాలని ముందస్తు సమాచారమందించిన స్వచ్ఛందంగా తొలగించేవాళ్లమని పలువురు అధికారులను



విజ్ఞప్తి చేశారు. 236 సర్వే నంబర్‌లో సుమారు 1.21 ఎకరం ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని అధికారులు పూర్తి విచారణ చేపట్టి అక్రమ పట్టా చేసుకున్న వారిపై చర్యలు చేపట్టి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

7 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని ఏర్పాటుచేసిన మూగజీవాల పాకలను యంత్రాలతో సహాయంతో తొలగించాం. సుమారు 7 ఎకరాల భూమిని చదును చేసి స్వాధీనం చేసుకున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతాం.

- విజయ ప్రకాశ్ రావు, తహసీల్దార్

సంగారెడ్డి జిల్లా ల్యాండ్ పార్సెల్స్‌కు మంచి ఆదరణ

- రెండో ప్రిబిడ్ మీటింగ్ భారీ స్పందన
- సంగారెడ్డి జిల్లాలో 17 ల్యాండ్ పార్సిల్స్
- గీతం యూనివర్సిటీలో ప్రీబిడ్ సమావేశానికి హాజరైన బిడ్డర్లు
- అమీన్‌పూర్, ఇస్నాపూర్, రామచంద్రాపురం పరిసరాల్లో ల్యాండ్ పార్సిల్స్

నవతెలంగాణ-పటాన్‌చెరు



సంగారెడ్డి జిల్లా పరిధిలోని 17 ల్యాండ్ పార్సెల్ విక్రయానికి వీలుగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) అధికారులు, సంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు గురువారం గీతం యూనివర్సిటీలో నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశానికి బిడ్డర్లు పోటా పోటీగా పాల్గొని విజయవంతం చేశారు. దాదాపు 150 మంది ఔత్సాహికులు, రియాల్టీల ప్రతినిధులు, స్థానికులు హాజరయ్యారు. ఈ ప్రీ బిడ్ సమావేశానికి హెచ్ఎండీఏ సెక్రెటరీ చంద్రయ్య, ఎస్టేట్ ఆఫీసర్ (ఈవో) గంగాధర్, సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో నగేష్, హెచ్ఎండీఏ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సిపిఓ) గంగాధర్‌లతో పాటు స్థానిక రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన అమీన్ పూర్, ఇస్నాపూర్, రామచంద్రాపురం పరిసర ప్రాంతాల్లో ల్యాండ్ పార్సిల్స్ ఉండడంతో ఎంతో మంది ఔత్సాహికులు కొనుగోలు చేసేందుకు ఆసక్తిచూపుతున్నారు.

8న రక్తదాన సేవా మహోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో సంగారెడ్డి ఫసల్‌వాది వద్ద గల శ్రీ కైలాస ప్రస్తార మహామేరు పంచముఖ ఉమా మహేశ్వర స్వామి దేవాలయం వద్ద ఈ నెల 8న రుధిర(రక్త) దాన సేవా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డా.శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి గురువారం తెలిపారు. సమాజానికి ఉపయోగపడే దానాలలో రక్తదానం అతి గొప్పదైనదని, జ్యోతిర్వాస్తు విద్యాపీఠం కార్యక్రమాల్లో భాగంగా 8 న(ఆదివారం) రుధిర దాన సేవ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8న ఉదయం 9.01 గంటలకు గణపతి గురు ప్రార్థన, ఉ.9.30 గంటలకు సరస్వత్యర్చన, ఉ.9.45 గంటలకు రక్తదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని, మ.1.30 గంటలకు కార్యక్రమ సమాప్తి మహా హారతి ఉంటుందని, మ.2.00 గంటలకు మహదాశీర్వచనం ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజానికి ఉపయోగపడే దానాలలో రక్తదానం గొప్పదని, రక్తదాన ఆచరణ, రాజసూయ యాగ ఫలితాన్ని ఇస్తుందనీ, రక్తాన్ని ఇచ్చిన వారికి కూడా అనంత ఫలితంతో పాటు పరిపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు.

మంత్రి కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవ తెలంగాణ-పటాన్‌చెరు



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మరోసారి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నుంచి ప్రశంసలు అందుకున్నారు. గురువారం పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులతో కలిసి నీలం మధు మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంసీహెచ్ఆర్డీలో మంత్రి కేటీఆర్ నీలం మధుతో కొద్ది సేపు ముచ్చటించారు. యువ నాయకత్వమే బీఆర్ఎస్‌కు కొండత అండ అని తెలిపారు. రాబోయేది కూడా మన ప్రభుత్వమేనని, పార్టీ శ్రేణులంతా సమర్థవంతంగా పని చేయాలని మంత్రి కేటీఆర్ సూచించినట్లు నీలం మధు చెప్పారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాన-కోహీర్




కోహీర్ మండల పరిధిలోని రైతు వేదికలో 121 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు గురువారం పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలను ఆదుకుంటోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, జడ్పీటీసీ రాందాస్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బంటు రామకష్ణ, వైస్ ఎంపీపీ షాకిర్ అలి, పిఎసీఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి, ఎంపీటీసీ అబెదతాలల్, పట్టణ అధ్యక్షులు ఇష్టేకర్, సీనియర్ నాయకులు సుభాష్‌రెడ్డి గోవర్ధన్‌రెడ్డి, కలేమ్, జవిద్, పి సందీప్‌కుమార్, దినకర్, వాజీద్, అస్లమ్, అన్సర్, సర్పంచులు రమేష్, సంగారెడ్డి, రాజశేకర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సీఎం లక్ష్యం

నవతెలంగాణ-రాయపోల్



బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామానికి చెందిన సత్తవ్వకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బేగంపేట సర్పంచ్ మద్ద ప్రవీణ్ రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, కల్లూరి శ్రీనివాస్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



చెక్‌పవర్ కోసం వార్డు సభ్యుడి ఎంపిక



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలంలోని అన్నారం పంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగిందని గత కొద్ది రోజుల క్రితం సర్పంచ్, ఉప సర్పంచ్‌లను కలెక్టర్ సస్పెండ్ చేశారు. వార్డు సభ్యుల్లో ఒకరికి చెక్ పవర్ ఇవ్వడానికి సీనియర్ వార్డు సభ్యురాలు గడ్డం విమల అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ దయాకర్ రావు హాజరయ్యారు. మెజార్టీ వార్డు సభ్యుల అభిప్రాయం మేరకు తుది నిర్ణయం ఉంటుందని, పేరును జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. 14వ వార్డు సభ్యులు సంఘం శేఖర్‌గౌడ్, 6వ వార్డు సభ్యుడు బి నరహరి పోటీ పడ్డారు. మెజార్టీ వార్డు సభ్యులు సంఘం శేఖర్‌గౌడ్ పేరును ప్రతిపాదించారు. ఆ పేరును జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో 13 మంది వార్డు సభ్యులు, కో ఆప్షన్ మెంబర్, కార్యదర్శి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీఎన్‌ఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అనుచరులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చారు. సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు మార్గదర్శకంలో టిఆర్ఎస్ ను దుబ్బాక ప్రజల గుండెల్లోకి తీసుకుపోయేందుకు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి అవరాత్రుల శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన అనుచరులు ఎండి సలీం, ఇస్తారిగల్ల ఎల్లం,ఎండి నవాబ్ కొనియాడారు.అనంతరం పండ్ల పంపిణీ చేశారు.కెవిఎన్ఆర్ అభిమానులు వడ్ల వెంకటేశం ,ఎండి మక్బూల్ ,రమేష్ ,కుమార్, పరశురాములు ,గణేష్, ప్రవీణ్ గౌడ్, పలువురు పాల్గొన్నారు.

మద్దూరు వైద్యాధికారిగా రజిత



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు వైద్య అధికారిగా రజిత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ రాజు పీజీ కోర్సు చదవడానికి గాంధీ హాస్పిటల్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



నవ తెలంగాణ-కొమురవెల్లి

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అయినాపూర్లో మెరుగు లక్ష్మీకి రూ.40 వేలు, మెరుగు రమేష్‌కు రూ.16 వేలు, బత్తుల వెంకటేశంకు రూ.18 వేల విలువైన చెక్కులను అందించారు. మెరుగు కృష్ణ. దండు నర్సింహులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్నకు వెండి వస్తువుల బహూకరణ



నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నకు గురువారం కరీంనగర్‌కు చెందిన భక్తుడు పడిగెల మహేష్ గుప్త కుటుంబ సభ్యులతో కలిసి ఒక కిలో 250 గ్రాముల వెండి వస్తువులు బహూకరించారు. కార్యక్రమంలో చైర్మన్ బిక్షపతి, ఆలయ ప్రధానార్చకులు మహదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దిగ్వాల్ పీహెచ్‌సీ డాక్టర్‌గా నవీన్‌కుమార్

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని దిగ్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా నవీన్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన డాక్టర్ రాజ్‌కుమార్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. నవీన్‌కుమార్ ఇప్పటి వరకు కందిలో పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

జట్టప్పకు ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-కోహీర్

మండలంలోని పీచెర్యాగడి మాజీ ఎంపీటీసీ జట్టప్ప గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గురువారం పీచెర్యాగడి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జట్టప్ప పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు బంటు రామకష్ణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్?, గ్రామ సర్పంచ్ రవికిరణ్, నాయకులు బండి మోహన్, శివప్ప, రాకేష్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

న్యాల్కల్ ఎంపీడీవోగా వెంకట్ రెడ్డి



నవ తెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ ఎంపీడీవోగా వెంకట్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. కోహీర్ మండల ఎంపీవోగా పనిచేసిన వెంకట్‌రెడ్డి పదోన్నతిపై న్యాల్‌కల్ మండల ఎంపీడీవోగా నియామకమయ్యారు మండల పంచాయతీ రాజ్ ఏఈ కృష్ణ, రాజేష్ స్వాగతం పలికారు. రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో నూతన ఎంపీడీవో వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావును కలిశారు.

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం రామచంద్రాపురం డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. స్థానిక రామచంద్రాపురం బీఆర్‌ఎస్ నాయకులూ వార్డ్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్ చేత కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తన అభిమానులు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు, వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రామచంద్రాపురం డివిజన్ అభివద్ధికి తన వంతు కషి చేస్తారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

మన ఊరు-మన బడి పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అన్ని హంగులతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాజర్షిషాతో కలిసి మన ఊరు-మనబడి పనుల పురోగతి, ఎఫ్‌టీవోల జనరేట్, మోడల్ స్కూల్స్ పనుల పురోగతి తదితర అంశాలపై విద్య, ఇంజనీర్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తయిన సివిల్ వర్క్స్‌తో పాటు పెయింటింగ్, సంప్, టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్, ఫినిషింగ్ తదితర పనులు సొంత ఇంటి పని తరహాలోనే పాఠశాలల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా చొరవ చూపాలని సంబంధిత ఎంఈఓలకు సూచించారు. మన ఊరు-మనబడి లో చేపట్టిన మోడల్ స్కూల్స్‌ను ఈ నెల 13 లోగా అన్ని హంగులతో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పనుల్లో జాప్యం జరిగిందని, పనులను నాణ్యతతో చేపడుతూ సత్వరమే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.



పనులలో జాప్యంపై పలు నియోజకవర్గాల ఈఈ లు, డి ఈ ల పని తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. వచ్చేవారం వరకు చూస్తానని, అప్పటికి పురోగతి లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పూర్తయిన పనులకు వెంట వెంటనే ఎఫ్ టి ఓ (ఫండు ట్రాన్స్ఫర్ ఆర్డర్స్) లను అప్లోడ్ చేయాలని సూచించారు. పాఠశాల పెయింటింగ్ అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం సూచించిన కలర్ కోడ్ రంగులు వేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్, ఇంజనీరింగ్ శాఖల ఈ ఈ లు, డి. ఈ.లు,ఎం ఈ ఓ లు, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్

జిల్లాలో ఈ నెల 6న మంత్రి హరీశ్‌రావు పాల్గొననున్న కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి ఈ నెల 6న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి పర్యటన షెడ్యూల్ మేరకు ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల ఇంచార్జీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్లు రాజార్షి షా, వీరారెడ్డి కలెక్టర్‌కు వివరించారు. టెలికాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు, డీపీవో సురేష్ మోహన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గాయత్రీ దేవి, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, రెవెన్యూ డివిజనల్ అధికారులు నగేష్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం బాధ్యత వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్



నవ తెలంగాణ-హత్నూర

మండలంలోని బోర్పట్ల గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న నందీశ్వర్ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నందీశ్వర్ తండ్రి జక్కుల మల్లేష్, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలవంత భూసేకరణ వల్లనే నందీశ్వర్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలన్నారు. గ్రామంలో తన భూమిని డబల్ బెడ్ రూమ్‌కు తీసుకోవడాన్ని నిరసిస్తూ నందీశ్వర్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. గతంలో ఇదే భూమిని డబుల్ బెడ్ రూమ్ లోకి తీసుకోకూడదు అని నందీశ్వర్ తండ్రి మల్లేశం కలెక్టరేట్లో ప్రజావాణి వద్ద ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడన్నారు. అధికారులు మీ భూమిని నీకే ఇస్తామని చెప్పి తిరిగి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం తీసుకోవడం చాలా అన్యాయమన్నారు. వెంటనే గ్రామంలో సర్వేనెంబర్ 379/293లో జక్కుల మల్లేశంకు ఉన్న ఒక ఎకరం అసైన్మెంట్ భూమికి ప్రభుత్వం పొజిషన్ చూపాలన్నారు. ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. అరబిదో కంపెనీకి కేటాయించిన 37 ఎకరాల భూమిని ప్రభుత్వం వారికే డబుల్ బెడ్ రూమ్‌లకు కేటాయించాలన్నారు. మిగిలిన భూమిని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. డబల్ బెడ్ రూమ్‌లో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో మిగులు భూములను కంపెనీలకు ధారాదత్తం చేసి పేదల భూములను గుంజుకోవడమేంటని ప్రశ్నించారు. పేదల భూముల జోలికి వస్తే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, జక్క మల్లేశం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు ముందుండాలి

టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్





నవ తెలంగాణ-అమీన్‌పూర్

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడంలో పత్రికలు ముందుండాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్ అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో నవ తెలంగాణ దినపత్రిక నూతన 2023 సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ప్రజలకు, అధికారులకు వారధిగా నిలుస్తూ ఎన్నో సమస్యలు పరిష్కరించడంలో నవ తెలంగాణ ముందుందాలన్నారు. భవిష్యత్తులోనూ ఇదే పంథాలో కొనసాగుతూ మరిన్ని సమస్యల్ని వెలికి తీయాలని సూచించారు. సమాజంలో దినపత్రికలది కీలకపాత్ర అని, దాన్ని నవతెలంగాణ పోషించాలని అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఏడీవీటీ ఇంచార్జ్ శ్రీనివాస్, నవ తెలంగాణ అమీన్ పూర్ రిపోర్టర్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సమస్యలను స్వయంగా తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్



నవ తెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని టైలర్స్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గురువారం పర్యటించారు. కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల పరిష్కారానికి త్వరగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్నా, బీజిలి రాజు, కష్ణ,జగదీశ్వర్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

బల్దియా పరిధిలోని డివిజన్లను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామ ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహి పాల్‌రెడ్డి తెలిపారు. గురువారం పటా న్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ నేతాజీ నగర్ కాలనీలో రూ.16 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సీసీరోడ్ల నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం ఇటీవల రూ.ఐదు కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పట్టణ అధ్యక్షులు అఫ్జల్, బండ్లగూడ ఏరియా అధ్యక్షులు గోపాల్, కొమరగూడెం వెంకటేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ టీచర్‌ను కులం పేరుతో దూషించి వేధించిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-నారాయణఖేడ్

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ, వీహెచ్‌పీ దుండగులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎస్సీ టీచర్‌ను బలవంతంగా మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనాలని, బొట్టు పెట్టుకోవాలని వత్తిడి చేయడమే కాకుండా తీవ్ర పరుష పదజాలంతో దూషించారని విమర్శించారు. ఒక సైన్స్ టీచర్ మూఢత్వాలను ఎందుకు బోధిస్తాడని ప్రశ్నించారు. సైన్స్ మాత్రమే బోధిస్తాడని చెప్పారు. సైన్స్ బోధించడం నేరం కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో పది సంవత్సరాలుగా పట్టణ వాసులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదన్నారు. పెరుగుతున్న ధరలతో పేదల కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. జీతంలో నలభై శాతంపైగా ఇంటి అద్దె కడుతున్నారని తెలిపారు. వేతనాలు లేక ఉపాధి లేక నిత్యం ప్రజలు అవస్థలు పడుతున్నారని, కుటుంబంలో ఇద్దరు పనిచేసినా గడవని స్థితి నెలకొంటోందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలు దఫాలుగా సర్వేలు నిర్వహించినా... ఒకరికి కూడా ఇల్లు ఇవ్వలేదని అన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో పట్టణంలోని అనేక కుటుంబాల ఇండ్లు తొలగించారని, అందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని అన్నారు. ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర పరిశీలన నిర్వహించాలని లబ్ధిదారులు అందరికీ న్యాయం చేయాలని కోరారు. 2014 ఎన్నికల్లో గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ పట్టణంలో ఐదువేల ఇండ్లు నిర్మిస్తానని హామీ ఇప్పటివరకు నెరవేరలేదన్నారు. మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ వద్ద 1250 ఇండ్లు నిర్మించినప్పటికీ మల్లన్నసాగర్ నిర్వాసితులకు అప్పగించారన్నారు. గజ్వేల్ నుంచి రెండుసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిచినా పేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వలేకపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి హామీలు వెంటనే అమలు చేసి ఐదువేల డబుల్ బెడ్ రూములను నిర్మించి ఇవ్వాలన్నారు.

ఆర్థిక మంత్రివర్యా.. వైకుంఠధామం పట్టదా



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సిద్దిపేట అభివృద్ధికి ఆనవాళ్లుగా చెబుతుంటారు. నిజమే పట్టణ సుందరీకరణ చాలా బాగుంది. ఇతర అభివృద్ధి పనులూ బానే ఉన్నాయి. ఇన్ని చేస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు పట్టణంలో ఉన్న ఎస్సీ వైకుంఠదామం నిర్మాణ పనులెందుకు పట్టట్లేదు. రెండేళ్లుగా వేసిన శంకుస్థాపన శిలాఫలకం తప్ప పనులెందుకు చేయట్లేదు. దళిత సామాజిక వర్గానికి చెందిన వైకుంఠదామం నిర్మాణ పనుల్ని పక్కన పడేయడం దేనికి సంకేతం..? సిద్దిపేట పట్టణంలోని 9వ వార్డు పరిధిలోని రంగధాంపల్లిలో ఎస్సీ వైకుంఠదామం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాష్ట్రమంతటా వైకుంఠదామాల నిర్మాణం పూర్తయ్యి ప్రారంభోత్సవాలు కూడా జరిగాయి. కానీ..! సిద్దిపేట పట్టణంలోని ఎస్సీలకు చెందిన వైకుంఠదామం పనులు మాత్రం శంఖుస్థాపన శిలాఫలకానికే పరిమితమయ్యాయి. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో 2019-20 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఫైనాన్స్ కమీషన్ (ఎస్సీ) నిధులతో ఎస్సీ వైకుంఠదామంలో భాగంగా కాపౌండ్ వాల్, బర్నింగ్ బెడ్స్, వెయిటింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణం కోసం రూ.56 లక్షలు మంజూరయ్యాయి. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే అయిన తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా 21 డిసెంబర్ 2020న పనులకు శంఖుస్థాపన చేశారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయాలని అప్పట్లోనే మంత్రివర్యులు అధికారుల్ని ఆదేశించారు. రంగధాంపల్లి ఏరియాతో పాటు చుట్టుపక్కల ఉన్న ఎస్సీలందరికీ ఉపయోగపడే వైకుంటదామం పనుల్ని వెంటనే పూర్తి చేయాల్సిన కాంట్రాక్టర్ రెండేళ్ల కావస్తున్నా పట్టించుకోవడంలేదు. ప్రహారీ గోడ నిర్మించి చేతులు దులుపుకున్నారు. కాంట్రాక్టర్‌కు బిల్లులు రాలేదా..? బిల్లులు వచ్చినా కాంట్రాక్టరే నిర్లక్ష్యం చేస్తున్నాడా..? అనేది ఇక్కడ సమస్య కారాదు. ఎందుకంటే వైకుంఠదామాల పనుల్ని ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందులో రాష్ట్రంలోల ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న హరీష్‌రావు నిధుల కొరత ఉంటే వెంటనే ఇవ్వాల్సిన బాధ్యత ఆయనపైనే ఉంది. స్థానిక ఎమ్మెల్యేగా ఉన్నారు. దళితులు కూడా ఆయనకు ఓట్లేసి గెలిపించారు. మరి వారికి సంబంధించిన వైకుంఠదామం పనుల్ని రెండేళ్లుగా పక్కన పడేస్తే ఎందుకని తన బాధ్యతగా ఫీల్ అవ్వట్లేదు. సదరు కాంట్రాక్టర్, అధికారులకు చెప్పి వెంటనే పనుల్ని చేయించడం పెద్ద సమస్య కాదు. ఎంతో జఠిలమైన సమస్యలకు పరిష్కారం చూపగలడనే పేరుంది. ట్రబుల్ సూటర్‌గా ప్రఖ్యాతి ఉంది. మరి చిన్నపాటి వైకుంఠదామం పనుల్ని పూర్తి చేయించలేపోవడం ఏమిటనే చర్చ స్థానికుల్లో ఉంది. వందల కోట్ల నిధులతో పనులు చేస్తున్న ప్రభుత్వానికి ఓ చిన్నపాటి వైకుంఠదామం పనులకు నిధులివ్వడం పెద్ద సమస్య కాదు. కానీ..! నిర్లక్షమని మాత్రం ఖచ్చితంగా చెప్పొచ్చు. శిలాఫలంలో పేరుకున్న అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి మారారు. ఇద్దరు కొత్త కలెక్టర్లు పనిచేసినా ఓ చిన్న వైకుంఠదామం పనుల్ని పూర్తి చేయకపోవడం ఏమిటని స్థానిక దళితులు ప్రశ్నిస్తున్నారు.

బోధన సామాగ్రి మేళలో ప్రజా ప్రతినిధులు



నవ తెలంగాణ-రాయపోల్

విద్యార్థులకు బోధన సామగ్రి పద్ధతిని ఉపయోగించి సృజనాత్మకతతో విద్యాబోధన చేస్తే సులభంగా పాఠ్యాంశాలు అర్థమవుతాయని జిల్లా సెక్టోరియల్ అధికారి భాస్కర్, రాయపోల్ ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, ఎంఈఓ నర్సవ్వ అన్నారు. రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ బోధన సామగ్రి మేళా నిర్వహించారు. కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, బేగంపేట సర్పంచ్ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, సత్తయ్య బసవరాజ్, కిష్టారెడ్డి, నజియా తబస్సు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి గౌడ్, సీఆర్పీలు కుమార్ స్వామి గౌడ్, యాదగిరి,ఎల్లా గౌడ్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం



నవతెలంగాణ-రాయపోల్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ యూనియన్ నిరంతరం పోరాడుతోందని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను మండల పరిషత్ అధ్యక్షురాలు కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పీటీసి లింగాయపల్లి యాదగిరి, ఎంఈఓ నర్సమ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాంసాగర్ ప్రధానోపాధ్యాయులు సతయ్య రామారం ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, ఇందుప్రియల్ ప్రధానోపాధ్యాయులు బస్వరాజు, బేగంపేట ప్రధానోపాధ్యాయులు నజియతబస్సుం, మండల శాఖ అధ్యక్షులు శేషాచారి, ప్రధాన కార్యదర్శి కనక రాజు, మహిళా ఉపాధ్యక్షురాలు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సింగరాళ్ల మల్లన్న జాతరకు రావాలని ఎంపీకి ఆహ్వానం



నవతెలంగాణ-తొగుట

సింగరాళ్ల మల్లన్న జాతరకు హాజరు కావాలని కోరుతూ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని నాయకులు ఆహ్వానించారు. గురువారం భూమ్‌పల్లి గ్రామంలో బాపూ జ్యోతిరావు పూలే విగ్రహం ఆవిష్కరించారు. అక్కడికి వెళ్లిన టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, మండల నాయకులు కలిసి ఎంపీకి పులా బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపిని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ సమీపంలో ఉన్న సింగరాళ్ల మల్లన్న జాత రకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి కుమార్, నాయకులు,రమేష్,చంద్రారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజేహెచ్ 143 రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజేహెచ్ 143 రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా నాయకులు, నియోజకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

కార్యదర్శులతో సర్పంచ్‌లకు ఇబ్బందులు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో సర్పంచులు గత కొంతకాలంగా బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కన్నపేట మండలం అధ్యక్షులు బొమ్మగాని రాజేశం పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొద్ది రోజుల ముందు 15 ఆర్థిక సంఘం నిధులలో ఒక నెల డబ్బులు జమయ్యాయి. ఈ డబ్బులను తీయాలని సర్పంచులు కార్యదర్శులను అడిగితే... ఉన్నతాధికారులు చెప్పలేదని సమాధానం ఇస్తున్నారు. ఈ తరుణంలోనే కేశవాపూర్ గ్రామానికి డివిజనల్ పంచాయతీ అధికారి గ్రామాన్ని తనిఖీ చేశారు. సర్పంచ్ ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బిల్లుల విషయంలో మా అబ్జెక్షన్ ఏమీ లేదని సమాధానం ఇచ్చారు. కార్యదర్శులు మాత్రమే మొండి వైఖరితో వ్యవహరిస్తూ ఉన్నతాధికారులు చెప్పలేదని సమాధానం చెబుతున్నారని రాజేశం ఆరోపించారు. సర్పంచ్‌లంతా కలిసి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ-హత్నూర

ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ రాష్ట్ర కమిటీ 2023 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను గురువారం మండలంలోని దౌల్తాబాద్‌లో పలువురు సామాజిక వాదులు ఆవిష్కరించారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు సాయమ్మొల్ల నర్సింగ్ రాజ్, సామాజిక వాదులు మీనంపల్లి కిషన్ రావు, టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ హకీమ్, కె.నర్సింలు, రియాజ్ అలీ, ఎమ్.కృష్ణ, ఎస్.కృష్ణ, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా కుసుమానికి ఆర్థిక చేయూత

- విద్యార్థినికి రూ.లక్ష ప్రోత్సాహం అందజేత
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉన్నత విద్యావంతులను ఉన్నత చదువులు చదివే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని చిట్కుల్ సర్పంచ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. చిట్కుల్ నాగర్జున కాలనీకి చెందిన భవ్యశ్రీ, పాట్నా ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ చదువుకు గురువారం నీలం మధు ప్రోత్సాహంగా రూ.1 లక్ష రూపాయల చెక్కును అందించి అభినందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువులో మెరిట్ గా రాణిస్తున్నందున ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. పదోతరగతి లో 480, ఇంటర్ లో 980 మార్కులు, నీట్ ఆలిండియా లో 198 వ ర్యాంకు సాధించి ఉన్నతంగా మర్కులు సాధించిందన్నారు. ఇలాంటి విద్య కుసుమాలను ప్రోత్సహిస్తే గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువస్తారని తెలిపారు. చదువుకునే వారిని తాను ఎప్పుడూ ప్రోత్సాహం కల్పించడంలో ముందుంటానని చెప్పారు. ఆర్థికంగా చదువుకోలేని వారికి సహాయం అందిస్తానని మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, మల్లారెడ్డి, శ్రీనివాస్ చారీ, రాములు నాయక్, బాబు రావు, అంబలాగాస్, బీజయకుమార్ పస్త్రీ, మధుసూదన్ రావు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యో నర్సింగరావ్



నవ తెలంగాణ-ములుగు

మామిడ్యాల గ్రామానికి చెందిన నర్సింగరావుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కొండపోచమ్మసాగర్‌లో ముంపు గ్రామమైన మామిడ్యాల గ్రామం నుంచి 2020 మార్చి 23న తునికి బొల్లారంలోని ఆర్అండ్ఆర్ కాలనీకి నర్సింగరావు తన భార్య కష్ణవేణి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వంటిమామిడి ఆర్వీఎం చౌరస్తా వద్ద వెనుక నుంచి గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో కృష్ణవేణి తలకు బలమైన గాయమైంది. పక్కనే ఉన్న ఆర్వీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి యశోద ఆసుపత్రిలో 26 రోజుల చికిత్స తరువాత ఆమె మృతి చెందింది. యశోద ఆస్పత్రిలో 26 రోజులకు రూ.25 లక్షలు ఖర్చు పెట్టారు. అయినా కృష్ణవేణి బతకలేదు. తల్లి గుర్తుకొస్తుందని అతని కూతురు స్వాతి(17) 2021 డిసెంబర్ 14న సూసైడ్ లెటర్ రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రెండు సంవత్సరాలలో భార్య కృష్ణవేణి, కూతురు స్వాతిని పోగొట్టుకొని నర్సింగరావు పుట్టెడు దు:ఖంలో ఉన్నారు. భార్య మరణించి రెండు సంవత్సరాలు కాకముందే కూతురు ఆత్మహత్య చేసుకోవడంతో కన్నీరు మున్నీరవుతున్నాడు నర్సింగరావు. భార్య వైద్యం కోసం చేసిన అప్పులు తడిసి మోపెడయ్యాయని వాపోతున్నాడు. ముంపు గ్రామస్తుడైన నర్సింగరావు కుమారుడు ఉన్నాడు. అతనికి ప్లాట్ ప్యాకేజీ ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారు.


క్రీడా ప్రాంగణానికి కరెంటు స్తంభాలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని క్రీడా ప్రాంగణానికి కరెంటు స్తంభాలను వేసి వైర్ ఫిట్టింగ్ చేశామని గ్రామ సర్పంచ్ కవిత రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశారని, జిల్లాలో ఎక్కడా లేనివిధంగా క్రీడా ప్రాంగణాన్ని తయారు చేయడం జరిగిందని అన్ని క్రీడలు ఆడుకోవడానికి అనుకూలంగా ఉందన్నారు. క్రికెట్ ట్రైనింగ్ కోర్టు, వాలీబాల్ కోర్టు, ఖోఖో, కబడ్డీ బ్యాట్మెంటన్, అన్నింటికీ అనుకూలంగా క్రీడా ప్రాంగణం ఉన్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ 3



మెదక్

శుక్రవారం 06 జనవరి 2023

బండారి గంగాధర్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవ రత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి సంతోష గంగాధర్ దంపతులకు పలువురు నాయకులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. శివంపేట మండలానికి చెందిన పలువురు నాయకులు గురువారం పిల్లుట్ల గ్రామానికి వెళ్లి బండారి గంగాధర్ చేత కేక్ కట్ చేయించి సన్మానం చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. బండారి గంగాధర్‌కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్, రాష్ట్ర నాయకులు కృష్ణ రావు, బీసీ సెల్ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్, ఎంపీటీసీ సత్తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమలాపూర్ సింగ్, తిమ్మాపూర్ సర్పంచ్ అశోక్ గౌడ్, ఉసిరిక పల్లి సర్పంచ్ బాబురావు, రత్నాపూర్, సిక్య తండా సర్పంచ్ రవి, సోనీ నాయక్, పిల్లుట్ల విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌కు పాలాభిషేకం



నవతెలంగాణ-చేగుంట

ప్రాథమిక సహకార సంఘాల ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ, ఉద్యోగ భద్రత కల్పించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపూర్ ప్రాథమిక సహకార సంఘం ఉద్యోగులు గురువారం పాలాభిషేకం చేశారు. అనంతరం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘల అధ్యక్షుల గౌరవ వేతనాలు, సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 44 ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు వంటరి కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పట్నం తానిషా, సంఘం డైరెక్టర్ నర్రా గణేష్, చేరియల సంజీవ్ రెడ్డి, గుల్ల సిద్ధిరాములు, సీఈఓ వారాల శ్రీనివాస్, సంతోష్, ఆనంద్, అనిల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఈకేవైసీ తప్పనిసరి చేయించుకోవాలి

నవతెలంగాణ-వెల్దుర్తి



రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని వెల్దుర్తి మండల ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి అన్నారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని చేరిలా గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈకేవైసీపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఈఓ సిఎస్సి ఆపరేటర్ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొని ఈకేవైసీ అప్లోడ్ చేయించారు. గ్రామస్తులు అవగాహన చేసుకుని త్వరలోనే ఈకేవైసీ చేసుకుంటామన్నారు. మాజీ ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేష్, పోతుల గోడ మల్లేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

తుక్కాపూర్ మంజీరాలో మొసళ్ల కలకలం

నవతెలంగాణ- కొల్చారం



కొల్చారం మండలం తుక్కాపూర్ సమీపంలో గల మంజీర నదిలో గురువారం మొసళ్లు కనిపించాయి. దీంతో అటువైపు వెళ్లిన పశువుల కాపరులు, వ్యవసాయదారులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇప్పటికే దాదాపు 4 మొసళ్లు కనిపించినట్టు స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మంజీరకు అతి సమీపంలో ఉన్న తుక్కాపూర్ గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని దంతాన్‌పల్లి, కొంతన్ పల్లి, గోమారం, గూడూర్ గ్రామాలలోని బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్‌లకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి చెక్కులను అందజేశారు. ఈ చెక్కులను ఆయా గ్రామాల బాధితులకు అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు

సొసైటీకి స్థలం కేటాయించాలని ఎంపీకి వినతి



నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలో సహకార సంఘం గోదాం, కార్యాలయానికి స్థలం కేటాయించాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి చేగుంట సొసైటీ చైర్మన్ సంద్రు స్వామి, పాలకవర్గ సభ్యులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీకి వినతి పత్రం అందజేసిన వారిలో సొసైటీ వైస్ చైర్మన్ రాములు, డైరెక్టర్లు అయితే రఘురాములు, అరిగి సత్యనారాయణ, సిద్ధిరాములు, పెద్ద రాజయ్య, సీఈవో సందీప్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో జోరుగా వరి నాట్లు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని గ్రామాలలో వరినాట్లు జోరుగా వేస్తున్నారు. వానకాలం పంటలు వరి కోతలు కోసిన వెంటనే వరి నాట్లు మొదలుపెట్టడం సంతోషంగా ఉందంటున్నారు. గురువారం నందగోకుల్ గ్రామంలో మహిళలు ఎక్కడ చూసినా వరినాట్లే వేస్తున్నారు. వరి నాట్లు వేసుకుంటూ మహిళలు పాటలు పాడుతున్నారు. కష్టజీవులు పని చేస్తున్నప్పుడు పాటలు పాడుతుంటే పని చేసినట్లు అనిపించదని, దినమంతా పనిచేసినాగాని అలసటగా ఉండదన్నారు.

ఘనంగా శ్రీమల్లికార్జున స్వామి జాతర





ఘనంగా దేవుని కళ్యాణం బండ్లు బోనాల ఊరేగింపు

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీ కేతకి భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఆలయ నిర్మాణ దాత నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. అంతేగాక స్వామివారికి ఘటాభిషేకం, గండ దీపాలు, సాయంత్రం బండ్లు తిరుగుట, బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి, గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నియమనిష్టలతో నిర్వహించారు. మల్లికార్జున స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో బీజేపీ నర్సాపూర్ పాలక్ కూన శ్రీశైలం గౌడ్, బీజేపీ నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్‌లు పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ జాతర ఉత్సవాల్లో ఆలయ నిర్మాణ దాత షాపూర్ వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్‌తో పాటు గ్రామ సర్పంచ్ బోయిని కృష్ణ, ఉప సర్పంచ్ గణేష్, మాజీ సర్పంచ్ రవీందర్ గుప్తా, గ్రామస్తులు విజయ్ కుమార్ గుప్తా, నవీన్ గుప్తా, కోళ్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ రమేష్



నవతెలంగాణ-మెదక్ రూరల్

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేశ్ మాట్లాడుతూ గత నవంబర్ 9న ఓటర్ల ముసాయిదా ప్రకటించే నాటికి జిల్లాలో 4,06,629 మంది ఓటర్లు ఉండగా నేడు తుది జాబితా ప్రకటించే నాటికి 4,09,473 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టడంతో కొత్తగా 9,860 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. మెదక్ నియోజక వర్గంలో 2,02,636 మంది ఓటర్లు



ఉండగా ఇందులో 1,05,077 మంది మహిళా ఓటర్లు, 97,556 మంది పురుష ఓటర్లు ఇతరులు ముగ్గురు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజక వర్గంలో 2,06,837 మంది ఓటర్లు ఉండగా అందులో 1,04,710 మంది మహిళా ఓటర్లు, 1,02,120 మంది పురుష ఓటరులు 7 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. జనాభా లెక్కల ప్రకారం రెండు నియోజక వర్గాలలో పురుషులకన్నా మహిళా ఓటర్లే అధికారంగా ఉన్నారన్నారు. ఈ ఓటర్ల తుది జాబితాను జిల్లాలోని 576 పోలింగ్ బూతులతో ప్రదర్శిస్తున్నామని అన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తల ద్వారా అవగాహన కలిగించి అర్హులైన ప్రతి యువత ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలని ప్రజాప్రతినిధులను కోరారు. ఎటువంటి తప్పులు లేకుండా తుది జాబితా జాగ్రత్తగా రూపొందించామని, ఇందులో సాంకేతిక తప్పిదాలు,చిన్న పొరపాట్లున్నా ఏమైనా అభ్యంతరాలు ఉంటె పక్కాగా తెలిపితే సరిచేస్తామన్నారు. ఇది ఎన్నికల సంవత్సరమని ఈ జాబితానే అన్నింటికీ ప్రామాణికమన్నారు. ఈ సమావేశంలో గూడెం ఆంజనేయులు (కాంగ్రెస్), శివ (బీజేపీ), మహమ్మద్ అఫ్జాల్(టీడీపీ), అప్పాజిపల్లి సురేష్ (బీఎస్పీ), ఆర్.డి.ఓ. సాయి రామ్, స్వీప్ నోడల్ అధికారి రాజి రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, నరేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండారి సంతోష గంగాధర్ దంపతుల పెళ్లిరోజు వేడుకలు

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత, టీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి



సంతోష గంగాధర్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య, వికలాంగుల ఆశ్రమంలో వికలాంగుల మధ్య బండారి సంతోష గంగాధర్ దంపతులు కేక్ కట్ చేసి వారికి పంపిణీ చేసి పెళ్లిరోజును ఘనంగా చేసుకున్నారు. అనంతరం వృద్ధులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, డంగోరియాలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పలువురు బండారి సంతోష గంగాధర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో బండారి గంగాధర్ సేన నాయకులు సతీష్, ఆనంద్, కిషన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల రాస్తారోకో

- ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా : స్తంభించిన ట్రాఫిక్
- సీఐ హామీతో రాస్తారోకో విరమించిన విద్యార్థులు

నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పట్టణంలోని బస్ డిపో ఎదుట హైదరాబాద్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్‌లో బస్ డిపో ఏర్పాటైనప్పటికి ఇప్పటికీ నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు. బస్సు సౌకర్యం ఉన్న గ్రామాలకు సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు పాఠశాలు, కళాశాలలకు సరైన





సమయానికి రాకపోవడంతో చదువులను కోల్పోతున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన సమయానికి బస్సులు నడపాలని, లేకుంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. విషయం తెలుసుకున్న సీఐ షేక్ లాల్ మదర్ పోలీసు బలగాలతో సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. విద్యార్థులు తమ సమస్య పరిష్కారమయ్యేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని మొండికేశారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సీఐ విద్యార్థులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అక్షయ్ గౌడ్, రాహుల్ గౌడ్, సుజిత్ రెడ్డి, సాయిరాం, వరుణ్, కార్తీక్, నందు, వేణు, ఆయా కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ విజయం ఖాయం

- ఎంపీ ధర్మపురి అరవింద్

నవతెలంగాణ-మెదక్ రూరల్



రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు. మెదక్ పట్టణంలో ద్వారక గార్డెన్‌లో గురువారం బీజేపీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. తమ లక్ష్యం తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమేనన్నారు. భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతుందన్నారు కేసీఆర్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విహరించిన మాకేం అభ్యంతరం లేదన్నారు. హిందుత్వ జాతీయవాదంతో గతంలో 44% ఓటు బ్యాంకు సాధించిందని ప్రస్తుతం అది 50 శాతంకు చేరిందన్నారు. బీజేపీ అభ్యర్థులు పార్టీకి ఉన్న ఓటు బ్యాంకును కాపాడుకుని ప్రజలతో ఉంటే విజయం కోసం బెంగ పడాల్సిన అవసరమే లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో సిద్ధిపేట, గజ్వేల్, సిరిసిల్లలో 23% నిర్మాణాలు పూర్తయ్యాయి తప్పితే మిగతా నియోజకవర్గంలో దారుణంగా ఉందని విమర్శించారు. ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు వైద్య కళాశాల ఎప్పుడో ఆటకెక్కిందని, మెదక్ అభివృద్ధి అంతా కుంటుపడిందన్నారు. ప్రస్తుతం ఉన్న సర్వేల ప్రకారం మెదక్ నియోజకవర్గంలో బీజేపీకి ఎదురులేదన్నారు. ఒకటో స్థానంలో తమ పార్టీ ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు కనీసం టికెట్ అడిగే వారు కూడా లేకపోవడం ఆ పార్టీ దారుణ స్థితికి నిదర్శనమన్నారు. ఈ నెల 7న జరిగే జాతీయ అధ్యక్షుడి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా లేరన్నారు. మెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలు బలంగా, స్థిరంగా ఉన్నారని సంతోషం చేశారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ మల్లారెడ్డి, నందు జనార్ధన్ రెడ్డి, నల్లాల విజయ్, ప్రసాద్ సిపాల్ ఆవుల శ్రీనివాస్ జంగం శ్రీనివాస్ బండ్ల సత్యనారాయణ, కర్ణం, పరిణీత బీజేవైఎం, జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కిరణ్, ఎక్కడ దేవి, మధు కిషన్, మోర్చా మల్లారెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వీ పార్టీ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

విద్యార్థి నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటా పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ రూరల్/నిజాంపేట

బీఆర్ఎస్‌వీ మెదక్ జిల్లా నూతన సంవత్సర (2023) క్యాలెండర్లను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గురువారం హైదరాబాదులోని ఆమె స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. అదేవిధంగా ముఖ్యంగా విద్యార్థి నాయకులను అనుక్షణం కాపాడుకుంటానని, వారికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని, యువత విద్యార్థి నాయకులే పార్టీకి వెన్నుముక అని, నిరుత్సాహపడద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పునీత్ రెడ్డి బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్ పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ రామాయంపేట్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు రంజిత్, మెదక్ నియోజకవర్గ నాయకులు నవీన్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగుస్వామి, పాపన్నపేట యూత్ అధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, బద్రి మల్లేశం, నిజాంపేట్ యూత్ అధ్యక్షులు మొహరం రాజు, శంకరంపేట్ యూత్ అధ్యక్షులు నరేష్, నిజాంపేట్ విద్యార్థి అధ్యక్షులు నాగరాజు, నగేష్ ఇతరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు

మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్



నవతెలంగాణ- కొల్చారం : ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్ అన్నారు. గురువారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో 'ప్రజల వద్దకే ఆర్టీసీ' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రవి చందర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని గ్రామ గ్రామాలకు సేవలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు గతంలో మాదిరిగా కొల్చారం మీదుగా వెల్దుర్తి వైపు బస్సు సౌకర్యం కల్పించి తిరుగు ప్రయాణం పోతంశెట్టిపల్లి మీదుగా మెదక్ వైపు బస్సును నడపాలని ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీంతో చాలా మంది విద్యార్థులకు ఇబ్బందులు తగ్గుతాయని స్పష్టం చేశారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో సమస్యలు పరిష్కరిస్తామని ఆర్టీసీ అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీవిఎం దైవాదీ నం, సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు, ఎంపీటీసీ భాగ్య లక్ష్మి సిద్ధిరాములు, మాజీ సర్పంచ్ యాదాగౌడ్, ఏడుపాయల డైరెక్టర్ గౌరీ శంకర్, మాజీ ఎంపిటిసి చిట్యాల యాదయ్య, కండక్టర్ సంగమేశ్వర్, ఆర్టీసీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ముందుకు వెళుతుందని, మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజుపేట రోడ్‌లో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ బృందంతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ రఘురాం, వార్డు సభ్యులు, చేగుంట మండల అధ్యక్షులు గజగట్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, మక్కరాజ్ పెట్ ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్ రెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి, రాజశేఖర్, గౌస్, సలీం, వెంకట్ రెడ్డి, కనకయ్య, రామచంద్ర రెడ్డి, మహిళా ఉపాధ్యాయిలు విజయ కుమారి, శిరీష, ఉమారాణి, వీణ పాల్గొన్నారు.

7న బోధనోపకరణముల (టిఎల్‌ఎం) మేళా

మండల విద్యాధికారి నీలకంఠం



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7వ తేదిన బోధనోపకరణముల (టీఎల్‌ఎం) మేళా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో బోధనోపకరణముల (టిఎల్‌ఎం) మేళాపై ప్రధానోపాధ్యాయులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నోడల్ అధికారి నర్సింలు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ ఇప్పటికే బోధనోపకరణముల మేళాకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఈ మేళాలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విధిగా (టిఎల్‌ఎం) మేళా లో పాల్గొనాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతి ఉపాధ్యాయుడు విషయానికి ఒకటి చొప్పున కనీసం 4 ప్రదర్శనలు రూపొందించాలని, వాటికి సంబంధించి సమగ్ర వివరణ ఉండాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో 5 ప్రదర్శనల చొప్పున తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానములకు సంబంధించి 20 ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేసి జిల్లా స్థాయి బోధనోపకరణముల మేళాకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఖాజా అలీ, శ్రీనివాస్, సీఆర్పీలు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

బీఆర్ఎస్ యూత్ నాయకులు రవితేజ రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ యూత్ నాయకులు యాబన్న గారి రవితేజ రెడ్డి అన్నారు. గురువారం కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన రాపోలు నర్సింలు గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన ఆర్థికంగా ఆదుకునేందుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. స్పందించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి నర్సింలు వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.60 వేలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డికి బాధితులు, బీఆర్ఎస్ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లింగంపల్లి మల్లేశం, ఎంపీటీసీ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ మురళి గౌడ్ తదితరులు ఉన్నారు.

క్రీడా రంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట



నవతెలంగాణ-గజ్వేల్ : క్రీడా రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జిల్లా స్థాయి పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ములుగులో 25 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం చేయడం ఏర్పాటు చేస్తున్నామని వారు చెప్పారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణంలో క్రీడా స్టేడియం ఏర్పాటు చేసి క్రీడలు నిర్వహిస్తున్నమన్నారు. గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని వారు పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడారంగంలో కూడా అనేక ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అవకాశాలు కల్పిస్తున్నట్లు వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నేత నవాజ్ మీరా తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం బీజేపీ మహిళ మోర్చా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట 17వ వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి రాధ - వేణుగోపాల్ హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఏ విద్యార్థికైతే మంచి మార్కులు వస్తాయో వారి ఉన్నతస్థాయి చదువులకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళలు ముగ్గులే కాదు అంతరిక్షంకు రాకెట్ తోలే రోజులు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా రాణించి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి పేరు ప్రతిష్టలు తీసుకురావలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, నాయకులు యాదమల్లు, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ 2023 నూతన క్యాలెండరు ఆవిష్కరణ



నవతెలంగాణ-జగదేవపూర్

2023 నూతన సంవత్సరపు టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల వనరుల కేంద్రం వద్ద గురువారం ఎంఈఓ, ఎమ్ఎన్ఓ, సీఎన్ఓలచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, ఎమ్ఎన్ఓ శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ టీపీటీఎఫ్ సంఘం ఉపాధ్యాయ సంక్షేమం కోసం వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. టీపీటీఎఫ్ అధ్యక్షకార్యదర్శులు నేతి శంకర్, సత్తయ్య మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో విద్యా రంగ సమస్యలు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని కోరారు. ఆర్థిక పరమైన జీపీఎఫ్, మెడికల్ బిల్లులు పెండింగ్‌లో ఉంచడంలాంటి సమస్యలన్నీ నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రహీం, విజయకుమార్, టీపీటీఎఫ్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, మహిళా కార్యదర్శి శోభా రాణి, నాయకులు జలంధర్ రెడ్డి, అంకం వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, భాస్కర్, సోమచారీ, కరుణాకర్ పాల్గొన్నారు.

దళిత ఉపాధ్యాయుడిని అవమానపర్చిన దుండగులను శిక్షించాలి



నవతెలంగాణ-గజ్వేల్

దళిత ఉపాధ్యాయుడిని అవమానపరిచిన దుండగులను శిక్షించాలని డీపీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, విశ్వహిందూ పరిషత్ వాళ్ల టీచర్‌ను వినాయక చందా అడిగితే ఇవ్వనందుకే ఆగస్టు నెలలో జరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయురాలు సరస్వతిని అవమానపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఒకవేళ టీచర్‌పై ఫిర్యాదు చేయాలనుకుంటే సంబంధిత అధికారులకు ముందుగా తెలపాలని, అలా చేయకుండా టీచర్‌ను అవమానపరిచి బలవంతంగా గుళ్లోకి తీసుకెళ్లి క్షమాపణ చెప్పించడం సిగ్గుచేటన్నారు. పాఠశాలలో మతోన్మాదుల ప్రమేయం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు సెలబస్‌లో ఉన్న పాఠం చెబితే ఇబ్బంది ఏమిటో చెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డీబీఎఫ్ నాయకులు ఏగొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో ఈ నెల 12 నుంచి 14 తేదీన జరిగే కబడ్డీ వాలీబాల్ క్రీడోత్స వాలకు జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి సర్పంచ్ దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి 14 వరకు జరిగే కబడ్డీ వాలీబాల్ క్రీడోత్సవాలకు జనగామ ఎమ్మెల్యేను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు లింగం క్రీడాకారులు గోపి తదితరులు పాల్గొన్నారు

ఆచార్య దేవోభవ అవార్డ్ అందుకున్న గోపాలపురం సుభాష్



నవతెలంగాణ-సిద్దిపేట

బ్రెయిన్ ఫీడ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని హైటెక్ సిటీలో జరిగిన జాతీయ స్థాయి అవార్డు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ట్రస్మా జాతీయ అధ్యక్షుడు కులభూషన్ చేతుల మీదుగా ఆచార్య దేవోభవ అవార్డ్ అందుకున్నట్లు నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపాలపురం సుభాష్ తెలిపారు. అవార్డును తాను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, మధుసూధన్, పరంజ్యోతి, బ్రెయిన్ ఫీడ్ చీఫ్ ఎడిటర్ బ్రహ్మం పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవ తెలంగాణ-రాయపోల్

అప్పులు తీర్చే మార్గం కనబడక తీవ్ర మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కర్నాల లాలు(40) ఆటో నడుపుతూ, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. గతంలో ఆటో ఇతర వాహనాలు కొనుగోలు చేసి అమ్మడం ద్వారా నష్టం వాటిల్లింది. తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ పొలంలో వరి పంట సాగు చేశాడు. ఆ పొలం చెరువుకు దగ్గరగా ఉంది. చెరువు నిండడంతో పొలం పూర్తిగా నీట మునిగింది. వాహనాలు, పంట నష్టం మొత్తం కలిపి సుమారు రూ.పది లక్షల వరకు అప్పులు కావడంతో అవి తీర్చే మార్గం కనబడక తీవ్ర మనస్థాపానికి గురై లాలు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య శ్యామల, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కర్నాల శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

ఫోటో 5 ఆర్ పి టి 1 మాట్లాడుతున్న పోచబోయిన శ్రీహరి యాదవ్

యాదవుల అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి



నవ తెలంగాణ- రామాయంపేట

యాదవుల అభివృద్ధి, సంక్షేమానికి ఐకమత్యంగా కృషి చేద్దామని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గండి మల్లేష్ యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ళ ఐలయ్య యాదవ్,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్ తో కలిసి గురువారం రామాయంపేట మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గండి మల్లేష్ యాదవ్ ను ఉమ్మడి మెదక్ జిల్లా యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో యాదవులు ముందుండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూనే రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. నూతన అధ్యక్షులు గండి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సంక్షేమానికి పాటు పడుతానని, అన్ని వేళల అందుబాటులో ఉండి జాతి ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు. మూడు దశబ్దాలుగా క్రమశిక్షణతో సంఘంలో పనిచేసిన మల్లేష్ యాదవ్ కు అధ్యక్ష పదవి రావడం పట్ల జిల్లా యాదవ సంఘం నాయకులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చోళ రామ్ చరణ్ యాదవ్, రామాయంపేట మండల అధ్యక్షులు బసన్నపల్లి రాజు యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు పూడెం దేవరాజ్ యాదవ్ , ప్రధాన కార్యదర్శి పల్లె రాజు యాదవ్ ,సంఘం బాధ్యులు గాయంతి కుమార్ యాదవ్, గాయంతి చంద్రయ్య, అన్నమైన పోచయ్య, అన్నమైన సిద్దరాములు, ఎర్రగొల్ల రమేష్, తాడెం మల్లయ్య, పల్లె సత్తయ్య, బండారి శివకుమార్, రామాయిపల్లి యాదగిరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవ్ పూర్ మండల పరధిలోని అలిరాజపేట గ్రామంలో గురువారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మొగిలి లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ఎర్రవల్లి రమ్యారవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొగిలి జనార్దన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు యెల్లు రాంరెడ్డి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురెడ్డితో కలసి జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ నూతన విగ్రహనికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని సూచించారు. స్వేచ్ఛాయుత పాలన కోసం పోరాటం సాగించిన వీరనారి చాకలి ఐలమ్మను సబ్బండ వర్గాలు స్మరించుకోవాల్సిన అవసరముందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు కావాలని ఆకాంక్షించారు. అలిరాజపేట గ్రామంలో రాచమల్ల రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిటీసి ఎర్రవల్లి రమ్యారవి తన స్వంతంగా ఐలమ్మ విగ్రహాన్ని ఇప్పిస్తానని ప్రకటించగా సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి రూ.10116, గ్రామ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు రూ. 20116, రజక సంఘం నాయకులు రాచమల్ల కిష్టయ్య రూ. 10116, ఉపసర్పంచ్ రాచమల్ల రమేశ్ రూ. 5116, రాచమల్ల బాలయ్య రూ.5116, రాచమల్ల కిష్టయ్య రూ.5116, రాచమల్ల వెంకటయ్య రూ. 5116, రాచమల్ల నాగరాజు రూ. 5116లను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు రాచకొండ యాదగిరి, వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, ఎడపల్లి వెంకటయ్య, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు అక్కరాజు కనకయ్య, కరుణాకర్, అలిరాజపేట రాచమల్ల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, ఉపాధ్యక్షుడు రాచమల్ల సంతోష్, ప్రధానకార్యదర్శి రాచమల్ల యాదగిరి, కోశాధికారి రాచమల్ల కిష్టయ్య, ఉమ్మడి కార్యదర్శి రాచమల్ల నర్సింలు, ప్రచారకార్యదర్శి రాచమల్ల ఎల్లేష్, కార్యనిర్వాహణ కార్యదర్శి రాచమల్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులు రాచమల్ల బాలయ్య, రాచమల్ల కనకయ్య, మాజీ ఎంపిటీసి మొగిలి మదుసూధన్ రెడ్డి, టీఆర్ ఎస్ నాయకులు మాసన్నగారి రవీందర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కోదండమ్ శ్రీనివాస్ రెడ్డి, రంగ అశోక్, పండుగ వెంకట్, కాంగ్రెస్ నాయకుడు బ్రహ్మచారి, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మహనీయుల అడుగుజాడల్లో నడవాలి



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయులైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి విద్య కీలకమని గుర్తించి మహిళలతోపాటు ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ముందుకు సాగిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనిన్నారు. పూలే చూపిన బాటలో యువత నడుచుకోవాలని సూచించారు. అనంతరం విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మహిళలకు విద్యను అందించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్త్రీలకు విద్య సమానత్వం కల్పిస్తూ జ్యోతిరావు పూలే మహిళలకు సమానత్వం అందించాలనే ఉద్దేశంతోనే సావిత్రి పూలే సహకారంతో మహిళలకు విద్యను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీపీ సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, ఎంపీటీసీ ఉమారాణి బాలా గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నగరం రవి, శ్రీరాములు, కైలాసం, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలుస్తున్న ఎంపీ ప్రభాకర్ రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

బీద,నిరుపేద కుటుంబాలకు ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అండగా నిలుస్తున్నారని సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుడికందుల గ్రామానికి చెందిన కొల్పుల బాలలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య సహాయం కోసం ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సీఎం సహాయనిధి ద్వారా ఒక లక్ష యాభై వేల రూపాయలు ఎల్వోసి మంజూరు చేశారు. సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్యతో కలి సి బాధితులకు ఎల్ఓసి అందించారు. ఎల్వోసీ మంజూరు చేసిన ఎంపీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మరణించిన దావుల గళ్ళ రామవ్వ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మరుపల్లి రమేష్ గౌడ్, దావుల గళ్ళ శ్యామల ఎల్లం, గ్రామ పార్టీ అధ్యక్షులు పులి రాజు, నాయకులు బంగారు గళ్ళ ఈశ్వర్, మల్లయ్య, సంతోష పాల్గొన్నారు.

నేటి దేశవ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలి



సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య

నవతెలంగాణ-కొండపాక

స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య తెలిపారు. వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీంలలో పనిచేస్తున్న వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల నుంచి దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు పని చేస్తూ అనేక సంక్షేమ ఫలాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు అందించడంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లను చట్టం పరిధిలోకి తీసుకురావడానికి నిరాకరిస్తుందన్నారు. వారి సంక్షేమం గాలికి వదిలేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పైగా స్కీంలను నిర్వీర్యం చేసే అనేక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తన పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. స్కీంలో పట్ల నిర్లక్ష్యం విడనాడాలని స్కీముల ప్రైవేటీకరణ ఆపి స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం జరిగే నిరసన కార్యక్రమాలలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్, ఆశ వర్కర్, మధ్యాహ్నం భోజనం కార్మికులు, ఉపాధి హామీ ఉద్యోగ, కార్మికులు, ఇతర స్కీమ్ వర్కర్లు, 6న జరిగే నిరసన కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రెడ్డి సంఘం అధ్యక్షునిగా చల్లారం రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయి పల్లి గ్రామంలో రెడ్డి సంఘం సభ్యుల సమక్షంలో గురువారం నూతన అధ్యక్షునిగా చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చల్లారం విష్ణువర్ధన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చల్లారం విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ రెడ్డి సంఘం సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం భూమిరెడ్డి, చల్లారం ఎల్లారెడ్డి, దామోదర్ రెడ్డి, సంఘం సభ్యులు చల్లారం బుచ్చి మల్లారెడ్డి, గాల్ రెడ్డి, చల్లారం రాజిరెడ్డి, భీంరెడ్డి నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మహాజన సాహిత్య అకాడమీ అవార్డుల అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

పలు రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులకు మహాజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రముఖ కవి, జర్నలిస్ట్ సతీష్ చందర్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీ శంకర్, మహాజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కన్వీనర్ కమల ఐలయ్యలు జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్, ముఖ్య సలహాదారుడు జర్నలిస్టు బలరాం ముదిరాజులకు బీసీ రత్న అవార్డు, అలాగే మ్యాకల కనకయ్య , జర్నలిస్టు కృష్ణలకు సేవారత్న అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సూరేపల్లి సుజాత, పసునూరి రవీందర్, భూపతి, వెంకటేశ్వర్లు కవులు, కళాకారులు, ముదిరాజ్ మండల యూత్ అధ్యక్షుడు సురేష్, ముదిరాజ్ సంఘము మహిళా మండల అధ్యక్షురాలు జయమ్మ, మండల కోశాధికారి కొంపెల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ బాలకిషన్ మండల ఉపాధ్యక్షులు రొయ్యల కర్ణాకర్, బిఎస్ఆర్వైఎస్ జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి, నాయకులు రాజయ్య, ముదిరాజ్ చెక్కల నరేష్, ముదిరాజ్ బాబు, కిషన్, బోయిని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు కందకట్ల రాజు మాదిగ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ సారథ్యంలో పనిచేయాలన్నారు. మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి సాధించిన ఘనతలు చాలానే ఉన్నాయన్నారు. గుండె జబ్బుల పిల్లల కోసం చేసిన పోరాటం వల్ల ఆరోగ్యశ్రీ కార్డు అన్ని వర్గాల ప్రజలకు వచ్చిందన్నారు. వేయి రూపాయలున్న పింఛన్లు రెండు వేల రూపాయలు చేసిన ఘనత మంద కృష్ణ మాదిగకే చెందుతుందన్నారు. మహాజన సోషలిస్టు పార్టీని బలోపేతం చేస్తూ కృష్ణ మాదిగతో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ బంగారు నర్సింలు, నాయకులు కొంకటి తిరుపతి, దేవులపల్లి భూమయ్య, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

రామక్కపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌గా డా.జి. హిమబిందు



నవ తెలంగాణ-దుబ్బాక : మండల పరిధిలోని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్ సి) నూతన మెడికల్ ఆఫీసర్‌గా డా.జి.హిమబిందు బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట అర్బన్ పీహెచ్‌సీలో విధులు నిర్వహించిన డా.హిమబిందు రామక్కపేటకు బదిలీపై విచ్చేశారు. ఇంతకుముందున్న రామక్కపేట పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.కార్తీక్ హైదరాబాద్‌లోని ఓ అర్బన్ పిహెచ్‌సికి బదిలీ అయ్యారు. డా.జి.హిమబిందు జనవరి ఒకటి నుంచి రామక్కపేట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

గాగిల్లాపూర్‌లో క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో క్రికెట్ క్రీడోత్సవాలను టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి భాయి పూలే త్యాగం అనిర్వచనీయం

నవతెలంగాణ-కొండపాక

సావిత్రి భాయి పూలే త్యాగం అనిర్వచనీయమని కొండపాక ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.సావిత్రీ భాయి పూలే జయంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఆధ్వర్యంలో ఖమ్మపల్లి గ్రామ హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అన్నారు. పీ.డీ.ఎస్.యు నాయకులు ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం సంతోషకరమన్నారు.అనేక అవమానాలను, దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని మహిళల విద్యాభివృద్ధికి పాటుపడిన మహోన్నతురాలు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానథ్,ప్రధాన ఉపాధ్యయురాలు జ్యోతి మరియు ఉపాధ్యాయులు బాలరాజు, గ్రామ నాయకులు అందె భూములు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆరోగ్య రక్షణే ధ్యేయం



డాక్టర్ సమీనా సుల్తానా

నవతెలంగాణ-మిరుదొడ్డి

శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతున్న పోలీసుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని డాక్టర్ సమీనా సుల్తానా అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యాధికారుల సలహాలు, సూచనలు మేరకు పైలెట్ ప్రాజెక్టుగా పోలీస్ హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ నెల 6, 10, 13 తేదీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలీసుల హెల్త్ చెకప్‌తో పాటు 57 రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పోలీసు సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అకాడామి కొచ్‌కు సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఒక్క పైసా తీసుకోకుండా మూడు నెలల పాటు పోలీస్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చిన 39 మంది అభ్యర్థులలో 31 మంది సెలెక్ట్ కావడం పట్ల అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తూ కోచ్ తిగుళ్ల రాజును గురువారం ఘనంగా సన్మానించారు. టైగర్ ఫిట్నెస్ అకాడమీ కోచింగ్ పేరిట 39 మందికి ఉచిత కోచింగ్ ఇవ్వగా 31 మంది అభ్యర్థులు ఈవెంట్స్‌లో ఉత్తీర్ణత సాధించారని కోచ్ తెలిపారు. ఇంత మంది అభ్యర్థులు క్వాలిఫై అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరికొన్ని రోజుల్లో ఎస్ఎస్ సి జి డి బ్యాచ్ కూడా ప్రారంభం అయితుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రమేష్, భాను, బద్రి నవీన్, బిక్షపతి, ప్రియాంక ,శివప్రసాద్, కృష్ణ, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT:SANGAREDDY ARBITRATION CLAIM PETITION No. 252 OF 2022.

Between:

SRINIDHI CHITS (HYD) PVT. LTD. SIDDIPET Branch, Represented by its Foremen Sri. K. PRABHAKAR REDDY ...DISPUTANTS

AND

Mr. MOTHE SRINIVAS & Others ...OPPONENT. 1 to 3.

To,

1. Sri. Mothe Srinivas, S/o. Narsimlu, Age: 41 Years, Occ: Secondary Grade Teacher,Employee code; 1824644, O/o. Mandal Educational Officer, MRC Dubbak, Dist. Siddipet,R/o. H.No. 10-132/2, Ambedkar Nagar, Dubbak, Dist.Siddipet.

2. Sri. Manne Uma Mahesh, S/o. Kotilingam, Age: 38 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1815423, O/o. Mandal Educational Officer, MRC Dubbak, Dist. Siddipet, R/o. H.No. 4-100/A, Raghavendra Nagar, Siddipet.

3. Sri. Kathi Srinivas, S/o. Kondaiah, Age: 47 Years, Occ: Gaz. Head Master, Employee code; 1818868, O/o. Gazetted Head Master ZPHS Kangal, Mdl; Thoguta, Dist. Siddipet, R/o. H.No. 14-175, Gandhinagar, Siddipet.

NOTICE

Take notice that the above Disputant filed the above case against you for recovery of Rs. 76,903/- against the Opponents. The above as is **posted to 20-01-2023. at 11.00 AM** for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator Sangareddy Dist. on the above said date and time, the matter will be heard and decided as per law.

// (Deputy Registrar of Chit/Arbitrator) //

Date: 04-01-2023,

Place: Sangareddy.

Sd/-
M. Ashok
(Advocate)
Karimnagar

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT:SANGAREDDY ARBITRATION CLAIM PETITION No. 254 OF 2022.

Between:

SRINIDHI CHITS (HYD) PVT. LTD. SIDDIPET Branch, Represented by its Foremen Sri. K. PRABHAKAR REDDY ...DISPUTANTS

AND

Mr. Perka Naresh Kumar & Others ...OPPONENT. 1 to 4.

To,

1. Sri. Perka Naresh Kumar, S/o. Pochaiah, Age: 40 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1828537, O/o. Mandal Educational Officer, Nagunoor, Dist.Siddipet, R/o. H.No.2-3-503, Ambedkar Nagar, Siddipet.

2.Sri. Yellakanti Yadagiri, S/o. Bala Kistaiah, Age: 41 Years, Occ: School Asst., Employee code; 1812419, O/o. Head Master, ZPHS Bonal, Mdl; Chegunta, Dist. Medak, R/o.H.No.4-92, Cheberthy, Mdl; Jagadevpur, Dist. Siddipet.

3.Sri. Upparipally Nagabhushanam, S/o. Ramulu, Age: 39 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1812624, O/o. Mandal Educational Officer, Wargal, Dist.Siddipet, R/o. H.No.2-6, Dharmareddy Palle, Mdl: Gajwel, Dist.Siddipet.

4.Sri. Anumasula Chenna Reddy, S/o. Raji Reddy, Age: 54 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1828465, O/o. Mandal Educational Officer, MRC, Jagadevpur, Dist.Siddipet, R/o. H.No.2-20, Gatlamalyala, Mdl: Nangunoor, Dist.Siddipet.

NOTICE

Take notice that the above Disputant filed the above case against you for recovery of Rs. 2,02,608/- against the Opponents. The above as is **posted to 20-01-2023. at 11.00 AM** for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator Sangareddy Dist. on the above said date and time, the matter will be heard and decided as per law.

// (Deputy Registrar of Chit/Arbitrator)//

Date:04-01-2023 ,

Place: Sangareddy.

Sd/-
M. Ashok
(Advocate)
Karimnagar

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT:SANGAREDDY ARBITRATION CLAIM PETITION No. 251 OF 2022.

Between:

SRINIDHI CHITS (HYD) PVT. LTD. SIDDIPET Branch, Represented by its Foremen Sri. K. PRABHAKAR REDDY ...DISPUTANTS

AND

Mr. BANDI RAKESH & Others ...OPPONENT. 1 to 5.

To,

1. Sri. Bandi Rakesh, S/o. Dharamaiah, Age: 28 Years, Occ; Software Engineer, R/o. H.No.4-67, Vill; Raorukula, Dist. Siddipet.

2. Sri. Kemmasaram Narsamma, W/o. Natraj, Age: 32 Years, Occ: School Assistant, Employee code; 1840700, O/o. Gazetted Head Master, ZPHS Nizampet, Dist. Medak, R/o. H.No.12-5-380, Ganesh Nagar, Siddipet.

3. Sri. Narsingoji Naresh Chary, S/o. Ramakistaiah, Age: 36 Years, Occ: Language Pandit (Telugu), Employee code: 1840165, O/o. ZPHS Rangampet, Mdl; Kulcharam, Dist.Medak, R/o. H.No. 4-45, Vill; Raorukula, Dist. Siddipet.

4. Sri. Battu Parsharamulu, S/o. Pentaiah, Age: 36 Years, Occ: Police Constable (Civil), Employee code; 1839511, O/o. Station House Officer, Police Station Jagadevpur, Siddipet commissionarate, R/o. H.No. 2-37, Vill; Raorukula, Dist. Siddipet.

5. Sri. Vanga Swamy Goud, S/o. Asha Goud, Age: 37 Years, Occ: Business, R/o. H.No.1-19, Akbarpet, Mdl; Mirdoddi, Dist. Siddipet.

NOTICE

Take notice that the above Disputant filed the above case against you for recovery of Rs. 3,05,658/- against the Opponents. The above as is **posted to 20-01-2023. at 11.00 AM** for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator Sangareddy Dist. on the above said date and time, the matter will be heard and decided as per law.

// (Deputy Registrar of Chit/Arbitrator)//

Date: 04-01-2023 ,

Place: Sangareddy.

Sd/
M. Ashok
(Advocate)
Karimnagar

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATIOR AT:SANGAREDDY ARBITRATION CLAIM PETITION No. 253 OF 2022.

Between:

SRINIDHI CHITS (HYD) PVT. LTD. SIDDIPET Branch, Represented by its Foremen Sri. K. PRABHAKAR REDDY ...DISPUTANTS

AND

Mr. MOTHE SRINIVAS & Others ...OPPONENT. 1 to 4.

To,

1. Sri. Mothe Srinivas, S/o. Narsimlu, Age: 41 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1824644, O/o. Mandal Educational Officer, MRC Dubbak, Dist. Siddipet, R/o. H.No. 10-132/2, Ambedkar Nagar, Dubbak, Dist.Siddipet.

2. Sri. Perka Naresh Kumar, S/o. Pochaiah, Age: 41 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1828537, O/o. Mandal Educational Officer, Mdl; Nangunoor, Dist. Siddipet, R/o. H.No. 2-3-503, Ambedkar Nagar, Siddipet.

3. Sri. Devullapally Narsaiah, S/o. Ramaiah, Age: 46 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1828457, O/o. Mandal Educational Officer, Mdl; Nangunoor, Dist. Siddipet, R/o. H.No. 1-47, Vill; Siddannapet, Mdl; Nangunoor, Dist.Siddipet.

4. Sri. Parvatham Ramachandaiah, S/o. Rangaiah, Age: 45 Years, Occ: Secondary Grade Teacher, Employee code; 1828247, O/o. Mandal Educational Officer, Mdl; Cherial, Dist. Siddipet, R/o. H.No. 3-10, Vill; Chityala, Mdl; Cherial, Dist.Siddipet.

NOTICE

Take notice that the above Disputant filed the above case against you for recovery of Rs. 84,465/- against the Opponents. The above as is **posted to 20-01-2023. at 11.00 AM** for your appearance. If you failed to appear before the said Deputy Registrar of Chit/Arbitrator Sangareddy Dist. on the above said date and time, the matter will be heard and decided as per law.

// (Deputy Registrar of Chit/Arbitrator) //

Date: 04-01-2023 ,

Place: Sangareddy.

Sd/-
M. Ashok
(Advocate)
Karimnagar

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. ఘటన జరిగినా మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. స్థానిక మంత్రి సిద్దిపేటలో ఉండి కూడా చూసీ చూడనట్లుగా వ్యవహరించడం బాధాకరమన్నారు. పోలీసులు తక్షణమే స్పందించి ప్రమాదానికి జరిగిన గల కారణాలు తెలుసుకోవాలని, ఉద్దేశపూర్వకంగా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అతిక్, యువజన కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్, ఫయాజ్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం పనులలో ప్రత్యేక చర్యలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నర్సరీ కేంద్రాలలో మొక్కల పెంపకం పనులు వేగవంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఏపీవో పద్మ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో నర్సరీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో పద్మ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నర్సరీ కేంద్రలలో పనులు వేగవంతంగా జరిగేలా చూస్తున్నామన్నారు. కూలీల సంఖ్య పెరిగేలా ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ పరశురాములు, పంచాయతీ కార్యదర్శి నజీయ, ఫీల్డ్ అసిస్టెంట్ నందయ్య తదితరులు పాల్గొన్నారు.

రసాయన పురుగు మందులకు బదులుగా ప్రత్యామ్నాయాలు పాటించాలి

రామాయంపేట ఏవో రాజ్ నారాయణ



నవతెలంగాణ- రామాయంపేట

రైతులు రసాయన పురుగు మందులకు బదులుగా ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని రామాయంపేట వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పర్వతాపూర్, దంతేపల్లి పరిసర ప్రాంతాలలో, గిరిజన తండాలలో గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. పలు గ్రామాలలోని పంటలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, కూరగాయ పంటలలో పలురకాల పురుగులు ఆశించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కానీ రైతులు రసాయన మందులు వాడకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలని ఆయన సూచించారు. రసాయన మందులు వాడడం వల్ల రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా కాలుష్యం పెరగడంతో పాటుగా అధిక మోతాదులో వివిధ పురుగు మందులు పిచికారి చేయడం వల్ల వాటి అవశేషాలు వినియోగదారులు తినేటువంటి ఆహారంలో కనబడటం ద్వారా వాటిని సేవించడం ద్వారా క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. పంటకు నష్టం చేసేటువంటి పురుగుల యొక్క తల్లి రెక్కల పురుగులు దీపం కాంతికి ఆకర్షితమయ్యే అవకాశం ఉన్నందున రైతులు తమ పంట పొలాల వద్ద దీపపు ఎరా, విద్యుత్ బల్బులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ బల్బులకు ప్రత్యామ్నాయంగా సౌర కాంతితో వచ్చేవి, మార్కెట్లో అతి తక్కువ ధరకు లభ్యమవుతున్నాయన్నారు. ఇలా పెట్టుబడి ఖర్చుల్ని తగ్గించుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయికృష్ణ తో పాటుగా రైతులు పాల్గొన్నారు.

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

గత నాలుగు నెలలుగా ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు తమకు న్యాయం చేయాలని నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అన్నారు. గురువారం ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జనార్దన్‌లు మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు అనేక ఆశలతో ఉద్యోగం వస్తదని నమ్మి అప్లై చేసుకుని పరీక్షలకు సిద్ధం అవుతున్న తరుణంలో వారి ఆశలపై నీళ్లు చల్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ వ్యవహరిస్తుందని వారు అన్నారు. కోర్టు తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, రిక్రూట్ మెంట్ బోర్డ్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని, మల్టిపుల్ క్వశ్చన్ విషయంలో హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌ని అమలు చేయాలని, తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలపాలని, ఈవెంట్స్ ని పాత పద్ధతిలోనే నిర్వహించి ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని,1600 మీటర్ల రన్నింగ్ లో క్వాలిఫై అయిన అభ్యర్థులందరికీ మెయిన్స్ కి అవకాశం ఇవ్వాలని కోరారు. వెంటనే ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిట్యాల శేఖర్, ఉపాధ్యక్షులు డాకురి సంపత్, జిల్లా నాయకులు జక్కు హరీష్, సిద్ధుల సుమన్, బాణోత్ నవీన్, కోనేటి ప్రవీణ్ లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రాణించాలంటే నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకోవాలి



నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు రాణించాలంటే నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకొని నిలబడాలని సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, నోడల్ అధికారి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూల్యమైన మార్పులు చేయడానికి ఆగస్టు 15వ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎల్ఎన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైందన్నారు. విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఇంత గొప్ప కార్యక్రమం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను అందించడం సాధ్యమౌతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విద్యార్థులు రాణించాలంటే విద్యార్థులందరూ పోటీ ప్రపంచాన్ని తట్టుకొని నిలబడాలని సూచించారు. ప్రతి ఒకరు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. సమాజంలో విద్యార్థి బాగుపడాలన్నా, చెడిపోవాలన్నా ఉపాధ్యాయుడి చేతుల్లోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుతారి రమేష్, పీఆర్‌టీయూ సభ్యులు రామచంద్ర రెడ్డి, కనక రెడ్డి, మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం



నవతెలంగాణ-మర్కుక్

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడం సురక్షితమని ఎర్రవల్లి సర్పంచ్ బాగ్యబిక్షపతి అన్నారు. గురువారం మండలంలోని సీఎం దత్తత గ్రామం ఎర్రవల్లికి ప్రజల వద్దకే ఆర్టీసీ ప్రచారరథం చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో కళాకారుల చేత ఆటపాటల ద్వారా ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. వారు మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడానికి ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎమ్ డి సజ్జనర్ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ప్రజల వద్దకు ఆర్టీసీ ప్రచారం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాలు కాకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం ద్వారా సురక్షిత గమ్యానికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్టిఐ కనకలక్ష్మి, ఉపసర్పంచ్ కనకయ్య, ఉద్యోగులు స్వాతి, నర్సింలు, జైపాల్, సాయికిరణ్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలసిన ఈ పంచాయతీ సంఘం



నవతెలంగాణ-జగదేవపూర్

జిల్లాలోని ఆయా మండలాల్లో ఈ పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్‌ను కలసి , పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఈ పంచాయతీ సంఘం గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చల్లారం వెంకట్ రాజిరెడ్డిలు మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ఈ పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తూ మండలాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని అంతర్జాలంలో నమోదు చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పల్లె ప్రగతి, ఈ గ్రామ స్వరాజ్, ఆసరా పథకాలను విజయవంతం చేయడంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా కీలక పాత్ర పోషిస్తున్నామని అన్నారు. అలాంటి మాకు ప్రభుత్వం మా సేవలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బరిగే నర్సింలు, సభ్యులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సభ్యులు, పర్శరాములు, రాజేందర్ నాగరాజు,ఫణీంద్ర, స్రవంతి, రజా తదితరులు పాల్గొన్నారు.

బీసీ రత్న అవార్డు గ్రహీతలకు సన్మానం



నవతెలంగాణ-జగదేవపూర్

బీసీ రత్న అవార్డులు రెండు జగదేవపూర్ గ్రామానికి చెందిన వారికి రావడం పట్ల సంతోషంగా ఉందని ఎంపీపీ బాలేశం గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గురువారం సంతోషం వ్యక్తం చేశారు. జగదేవపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ మండల ముఖ్య సలహాదారుడు రిపోర్టర్ బలరాం ముదిరాజులకు బీసీ రత్న అవార్డు అలాగే రిపోర్టర్ కృష్ణకు సేవా రత్న అవార్డ్ వచ్చిన సందర్భంగా గురువారం ఎంపీపీ బాలేశం గౌడ్ బిఅరెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నాచారం డైరెక్టర్ బుద్ధ నాగరాజు మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బాల్ లు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజి గ్రామ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ ముదిరాజ్ వార్డు సభ్యులు మహేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

సరల్ యాప్ ఆవిష్కరణ స్థల పరిశీలన



నవతెలంగాణ-దౌల్తాబాద్

సరల్ యాప్ దేశవ్యాప్తంగా ఈ నెల 7న ప్రారంభం కానున్నది. కావున అందులో భాగంగానే గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని వంచ రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుబ్బాక పాలక్ ఇంచార్జి అంజి రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఒకేసారి కార్యకర్తలతో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖాముఖి మాట్లాడతారని, ఎల్ఈడి స్క్రీన్ అమర్చే ప్రాంతాన్ని పర్యవేక్షణ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కన్వీనర్ మండల ఇన్చార్జ్ మిల్దొడ్డి తాజా మాజీ సర్పంచ్ రోశయ్య, ఉపాధ్యక్షులు, గడ్డమీదిస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు కుమ్మరి నర్సింలు, జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి , మాజీ సర్పంచులు పోతురాజు బిక్షపతి, అబ్బ గౌని రామస్వామి గౌడ్, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, మహేష్, స్వామి, బిక్షపతి , బోరింగ్ గొల్ల శ్రీనివాస్ ముత్యంగారి పోచయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్, వనితా క్లబ్ , యూత్ క్లబ్, రైస్ మిల్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారము ఉదయం 10 గంటలకు రైస్ మిల్ అసోసియేషన్‌లో ముత్యాల ముగ్గుల పోటీ (రంగవల్లి)లు ఉంటాయని వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ముగ్గుల పోటీకి మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొని, కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఇందులో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతితో పాటు, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు.

రామాయంపేట పోలీస్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీలు

నవ తెలంగాణ- రామాయంపేట



రామాయంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో క్రీడా పోటీలు రామయం పేట్ పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్, షటిల్ పోటీలు నిర్వహించనున్నట్లు రామాయంపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రామాయంపేట సర్కిల్ పరిధిలోని నిజాంపేట్, నార్సింగి, చేగుంట, శంకరంపేట్, రామాయంపేట పరిధిలోని యువతి, యువకులకు పోలీస్ శాఖ తరఫున క్రికెట్, వాలీబాల్, షటిల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులు తమ పరిధి పోలీస్ స్టేషన్ లలో ఈ నెల 6 శుక్రవారంలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. శని, ఆది, సోమ వారాలలో క్రీడలు నిర్వహించి, గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

వర్షాలకు కూలిన ఇళ్లకు నష్టపరిహారం



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఇటీవల వర్షానికి దెబ్బతిన్న ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.9600 చెక్కులను టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, గంభీర్ పూర్ సర్పంచ్ కరికే భాస్కర్ గురువారం అందజేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ ఆవరణలోఎర్ర నాగరాజు , ఎర్ర దేవయ్య , చేపూరి ఆశా గౌడ్లకు తలా రూ.3200ల చొప్పున నష్టపరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద వారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలోఉపసర్పంచ్ బాలయ్య, వార్డు సభ్యులు ఎర్ర భార్గవి, ప్రభాకర్, మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ఉన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-నంగునూరు

బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాలమాకుల గ్రామానికి చెందిన ఏటి హరికృష్ణ (36) బీసీ కులానికి చెందిన మహిళ మరణించడంతో ఆమె దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని బావండ్ల చింత కల్వర్టు వద్ద ఉండగా అదే గ్రామానికి చెందిన కవ్వం అనిల్ రెడ్డి తన బైక్‌పై అజాగ్రత్తగా వచ్చి ఏటి హరికృష్ణకు అక్కడే ఉన్న గుండెల్లి ఎల్లయ్యకు ఢీకొనడంతో గుండెల్లి ఎల్లయ్యకు గాయాలు కాగా ఏటి కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని బావ దర్శనం యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు.

90 ఏళ్ల ప్రయాణాన్ని ప్రజలు దీవించాలి

నవ తెలంగాణ -గజ్వేల్



ప్రజల అవసరాలను, దూరాలను దగ్గర చేస్తూ 90 ఏళ్లుగా సురక్షిత సేవలు అందిస్తూ ప్రజా జీవితంలో ప్రధానమైన ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీని ఆదరించి ఆశీర్వదించి ప్రోత్సహించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గురువారం గజ్వేల్ బస్టాండ్ లో సాయంత్రం కళాకారుల తో ఆర్టీసీ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామం నుండి ఆర్టీసీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆర్టీసీలో ప్రయాణం అమ్మ ఒడిలో ప్రయాణం అని ప్రైవేట్ వాహనాలలో రద్దీగా ప్రయాణం చేసే ప్రాణాలను గాలిలోకి కలుస్తున్నాయన్నారు. ప్రైవేటు వద్దు ఆర్టీసీ ముద్దు అని ప్రయాణికులకు ప్రజలకు కళాకారులతో ఆర్టీసీ సంస్థ అందిస్తున్న వివిధ రకాల సేవలను ఆయన వివరించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో పరిధిలోని విద్యార్థుల కోసం 8 ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతోంది ఆయన చెప్పారు. అంతేకాకుండా నష్టాల్లో ఉన్న ప్రజ్ఞాపూర్ డిపో ప్రస్తుతం లాభాల్లో ముందు వరుసలో ఉందని ప్రయాణికుల సౌకర్యార్థం గజ్వేల్ నుండి సంగారెడ్డి, దౌల్తాబాద్, రామాయంపేట,చేగుంట, దుబ్బాక,భువనగిరి,, సికింద్రాబాద్,ప్రధాన మార్గాల గుండా ప్రయాణికులకు సురక్షితమైన సౌకర్యం కల్పించడం కలిగిందన్నారు. . ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంగ మల్లేశం, స్థానిక కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డి, డిపో మేనేజర్ శ్రీనివాస్, రాష్ట్రంలోని వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ సంస్థ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

నాటుకు ముందు జీవన ఎరువు మందులు వాడాలి

- నర్సింగ్ వ్యవసాయ అధికారి యాదగిరి

నవ తెలంగాణ- రామాయంపేట

రైతులు నాటుకు ముందు జీవన ఎరువులు మందులు వాడాలని నార్సింగి వ్యవసాయ అధికారి యాదగిరి రైతులకు సూచించారు. గురువారం నార్సింగి మండల పరిధిలోని సంకాపూర్ గ్రామంలోని వ్యవసాయ పంట పొలాలను ఆయన సందర్శించారు. రైతులకు భాస్వరం ను కరిగించే బ్యాక్టీరియా జీవన ఎరువు పై అవగాహన కల్పించారు. భాస్వరం కరిగించే బ్యాక్టీరియాను రైతులు 50 నుండి 100 కిలోల పశువుల ఎరువు లో కలుపుకొని వారం రోజుల తర్వాత పొడి దిక్కులో గాని తడి దుక్కిలో గాని వెదజల్లాలన్నారు. అలా కుదరని పక్షంలో నారు పీకే సమయంలో నారు పొలంలో నీటి గుంత తయారు చేసుకుని ఆ గుంతలో ఒక ఎకరాకు 250 మిల్లీలీటర్ల బ్యాక్టీరియా జీవన ఎరువు మందును కలుపుకొని, కట్టలు కట్టిన నారును 30 నిమిషాల పాటు నాన్న పెట్టాలని సూచించారు. ఈ జీవన ఎరువు వాడకం వలన రైతులు ఆఖరి దుక్కిలో నాటుకు ముందు వేసిన కాంప్లెక్స్ ఎరువులు నూటికి నూరు శాతం మొక్కకు ఉపయోగపడే విధంగా దోహదపడతాయన్నారు. రైతులు ఈ జీవన



ఎరువును వాడి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు గజగట్ల కేశవులు, పర్స సంతోష్, జనగామ యాదగౌడ్, పర్స సురేష్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- రామాయంపేట

పిఆర్టియు 2023 సంవత్సరానికి నూతన క్యాలెండర్ గురువారం నర్సింగ్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఎంపీపీ సబిత, ఎంపిడిఓ ఆనందమేరి, తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్సై నర్సింహులుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ నర్సింగ్ మండల అధ్యక్షుడు ర్యాల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన అతిథులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, అందుబాటులో ఉండే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు అశ్వద్ధామ, లావణ్య, స్వప్న,



ఉమారాణి, న్యాయవాది అంచనూరి రాజేష్, టిఆర్ఎస్ నాయకులు భూపతిరాజు, కుమ్మరి నర్సింలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

అన్నదానంకు 30 క్వింటాళ్ల బియ్యం

నవ తెలంగాణ-రామాయంపేట

శబరిమలై లో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి రామాయంపేట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి పల్లె జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో శబరిమలలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. రామాయంపేట అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో 30 క్వింటాళ్ల బియ్యంను ప్రత్యేక వాహనంలో శబరిమలైకి పంపిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మర్కు నగేష్, దోమకొండ శ్రీనివాస్, బొందుగుల రాజు, ఎనిశెట్టి రమేష్,రాంకీ తదితరులు పాల్గొన్నారు.



న్యాక్ శిక్షణతో యువతకు స్వయం ఉపాధి



- జిల్లా లేబర్ అధికారి మహమ్మద్ వికార్‌బాబ

నవతెలంగాణ-కోహెడ

న్యాక్ శిక్షణతో యువతకు స్వయం ఉపాధి పొందుతున్నారని జిల్లా లేబర్ అధికారి మహమ్మద్ వికార్‌బాబ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నేషనల్ అకాడమీ ఆపద కన్‌స్ట్రక్షన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిభిరం 15 రోజుల ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. అలాగే మండల కేంద్రంలోని గ్రామపంచాయితి కార్యాలయంలో మూడు నెలల ఉచిత కుట్టుమిషన్ శిక్షణను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురుషులకు న్యాక్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనికి సంబంధించి గ్రామీణ యువతకు 15 రోజుల పాటు శిక్షణ తరగతులతో మరిన్ని మెలకువలు పొందుతున్నారన్నారు. యువతకు వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందడమే లక్ష్యంగా న్యాక్ పనిచేస్తుందన్నారు. శిక్షణ తీసుకున్న యువత తమతమ రంగాలలో మెలకువలను తెలుసుకొని మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే లేబర్ కార్డులు నిరుపేద కుటుంబాలకు ఎంతో సహాకరిస్తుందని, ప్రతి ఒక్కరు లేబర్‌కార్డుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం శిక్షణ పూర్తయిన వారికి బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ఎలక్ట్రిక్ ప్లంబింగ్ శిక్షణ పూర్తయిన అభ్యర్థులు ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ టి.రామ్, జిల్లా ఇంఛార్జీ లక్ష్మినర్సింహులు, ఉమామహేశ్వరశర్మ, ఎంపీటీసీ ద్యాగటి సురేందర్, ఎలక్ట్రికల్, కుట్టుమిషన్ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

ఎస్సి టీచర్‌ను వేధించిన మతోన్మాదులను శిక్షించాలి

కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-గజ్వేల్



నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ, వీహెచ్‌పీ దుండగులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం పోలీసు ఉన్నతాధికారులను జిల్లా కేవీపీఎస్ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గొర్రెను గుడి దగ్గర బలిచ్చిన చందంగా, బలవంతంగా మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనాలని, బొట్టు పెట్టుకోవాలని వత్తిడి చేయడమే తీవ్రమైన పరుష పదజాలంతో దూషించారని ఆయన విమర్శించారు. ఆచార్యదేవోభవ అని గౌరవించుకోవలసిన మన దేశంలో మతోన్మాదులు రౌడీయిజం చేసి ఎస్సి టీచర్‌ను భయభ్రాంతులకు గురిచేశారని ఈ ఘటనలో పాల్గొన్న మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.

గజ్వేల్ మున్సిపాలిటీకి దక్కిన ఓడిఎఫ్ సర్టిఫికెట్



నవతెలంగాణ - గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శత శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఓడిఎఫ్ సర్టిఫికెట్ అందజేసినట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నట్లు ఆయన తెలిపారు. 2022, 23 సంవత్సరం గాను మున్సిపల్ లో పలు సదుపాయాలపై కేంద్ర బృందం ప్రత్యక్ష పరిశీలన చేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రజా అభిప్రాయం మేరకు ఓడిఎఫ్ సర్టిఫికెట్ గజ్వేల్ మున్సిపల్ కు దక్కినట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి నగరాన్ని బహిరంగ మల మూత్ర విసర్జన రహిత నగరాలుగా తీర్చిదిద్దేందుకు పోటీలు నిర్వహిస్తుందని ఇందులో గజ్వేల్ ప్రజాభిప్రాయంలో గెలుపొందినట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వానికి వార్త పత్రికలు మార్గదర్శకంగా నిలవాలని మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం నవతెలంగాణ 2023 క్యాలెండర్‌ను బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అర్ధమయ్యే విదంగా కషి చేయాలన్నారు.నిజాన్ని నిర్భయంగా వార్తల ను ప్రజలకు తెలియజేయడం కోసం నవతెలం గాణ కషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు బోధనం కనకయ్య, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, మాజీ ఎంపీటీసీ సూతరి రమేష్,ప్రెస్ క్లబ్ అధ్య క్షుడు ఉళ్లేంగల సాయి కుమార్ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల ఫీజులు చెల్లించండి

నవ తెలంగాణ - సిద్దిపేట

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ 1, 3 , 5వ సెమిస్టర్ పరీక్ష ఫీజులు చెల్లించడానికి ఈనెల 18 చివరి తేదీని రీజినల్ కోఆర్డినేటర్ భవాని తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ 1, 3, ఐదవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు పరీక్షల నోటిఫికేషన్ వెలువడిందని అన్నారు. విద్యార్థులందరు నిర్ణిత గడువు లోపు పరీక్షా ఫీజు టీఎస్ ఆన్ లైన్ లో చెల్లించాలని సూచించారు. ఫస్ట్ సేమ్ విద్యార్థులకు ఫిబ్రవరి 11 నుండి 17 వరకు, థర్డ్ సేమ్ విద్యార్థులకు ఫిబ్రవరి 20 నుండి 26 వరకు, ఫిఫ్త్ సెమ్ విద్యార్థులకు ఫిబ్రవరి 27 నుండి మార్చ్ 6 వరకు పరీక్షలు ఉంటాయని, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష సమయం అని తెలిపారు.

ఉపాధ్యాయునిపై దాడి చేసి వారిని కఠినంగా శిక్షించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ పై కొందరు బిజెపి, విహెచ్ పి, భజరంగ్ దళ్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఖండిస్తుందని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు రెడ్డమైన అరవింద్ , దాసరి ప్రశాంత్ లు ప్రభుత్వాన్ని కోరారు. వారు మాట్లాడుతూ మతం ముసుగులో రాష్ట్ర వ్యాప్తంగా కొందరు పేట్రేగి వ్యవహరిస్తున్నారని, వారు పాఠశాలల్లోకి చొరబడి ఉపాధ్యాయులపైనా దాడులకు తెగబడుతున్నారని అన్నారు. గణేష్ చందా ఇవ్వలేదనే కోపంతో ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పిల్లలకు దేవుడు లేడని పాఠం చెబుతున్నాడని, సరస్వతీదేవిని నిందించాడని అభూత కల్పనలు సృష్టించి బడిలో ఆందోళన చేపట్టడం, ఉపాధ్యాయుడిని ఊరేగింపుగా గుడికి తీసుకెళ్ళి అతని అభీష్టానికి వ్యతిరేకంగా బొట్టుపెట్టి క్షమాపణ చెప్పించటం ద్వారా తీవ్రంగా అవమానించారని అన్నారు. అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు కోమ్ముకాశారని ఆరోపించారు. రాజ్యాంగంలోని 51(ఎ) ఆర్టికల్ ద్వారా సైంటిఫిక్ టెంపర్ గురించి పాఠ్యాంశాల్లో బోధించాలంటేనే ఉపాధ్యాయులు భయపడే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొంటున్నాయని అన్నారు. రాజ్యాంగ హక్కులు, మత స్వేచ్ఛ, పరమత సహనం, శాస్త్రీయ భావజాలం, మూఢనమ్మకాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే అవకాశం లేకుండా పోతున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కొండపాక



రాష్ట్రంలో విద్యాభివద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కషి చేస్తుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాకలో విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం మేళాను గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కోసం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించి కోట్ల రూపాయలతో పటిష్టపరుస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల్లో నైపుణ్యతను వెలికి తీయడానికి మేళాలు దోహదం చేస్తాయన్నారు. ఉపాధ్యాయులు తయారుచేసిన లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులకు బోధనతో పాటు మరింత సులభంగా నేర్చుకునేందుకు ఉపయోగపడతాయన్నారు. ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, ఈజిఎస్ స్టేట్ కౌన్సిల్ డైరెక్టర్ కోలా సద్గుణ, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయిబాబా, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ దుర్గయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, లక్ష్మి ,43 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హార్టికల్చర్‌లో మూడో ర్యాంక్ సాధించిన స్రవంతికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ-కొండపాక

బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థినికి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ చేతుల మీదుగా ఆమె చదువు కోసం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు అందజేశారు. జిల్లాలోని దౌలతాబాద్ మండలానికి చెందిన నిరుపేద విద్యార్థిని గొల్లచిన్నోళ్ల స్రవంతి హార్టి సెట్ లో రాష్ట్రస్థాయిలో 3 వ ర్యాంకు సాధించి హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని హార్టికల్చర్ యూనివర్సిటీలో బిఎస్సి నర్సింగ్ లో ప్రవేశం పొందింది. కానీ నిరుపేద కుటుంబం కావడంతో చదువుకోవడానికి ఇతర ఫీజులు, హాస్టల్ ఫీజులను చెల్లించడానికి ఇబ్బంది పడడంతో ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ స్రవంతి చదువుకోవసరమైన 3 లక్షల44



వేల రూపాయల చెక్కును గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ చేతుల మీదుగా స్రవంతికి అందజేశారు. ఈ సందర్భంగా హార్టి సెట్లో రాష్ట్రవ్యాప్తంగా 3 వ ర్యాంకు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన స్రవంతిని జిల్లా కలెక్టర్ అభినందించి మునుముందు కూడా విద్యలో మంచిగా రానించి తల్లిదండ్రులు మరియు జిల్లా గర్వపడేలా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. స్రవంతి చదువుకు అవసరమైన నిధులను సమకూర్చి చేయూతనందించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. విద్యార్థిని స్రవంతి జిల్లా కలెక్టర్ కు మరియు సిద్దిపేట జిల్లా రైస్ మిలర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి హరీష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సెక్రెటరీ బుచ్చయ్య, సభ్యులు చింతా రాజు, ప్రభాకర్, బాల కిరణ్ రావు, శివకుమార్, కాశీనాథ్, రమేష్, రాజేష్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంసహా నిధి ఎందరికో వరం

ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి సహా నిధి చెక్కు ఎందరికో ఆర్థికంగా వరంగా మారుతుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన ఆకుల నవ్యశ్రీ చిన్నారికి రోడ్డు ప్రమాదంలో వెనుముక విరగడంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. చికిత్స చేయించుకోవడానికి ఆర్థికపరంగా ఇబ్బందులు ఉన్నాయని తన దష్టికి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. చికిత్స కోసం ముఖ్యమంత్రి సహా నిధి కింద రెండు లక్షల రూపాయలను చెక్కును అందించినట్లు ఆయన చెప్పారు. నవ్య శ్రీ తండ్రికి చెక్కును అందించినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు పేదలు ఎప్పుడు రుణపడి ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు విరాసత్, కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్, గుంటుకు శిరీష రాజు, సర్పంచ్ బాపురెడ్డి, నాయకులు



చందు, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ కొండపాక

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొండపాక మండలం విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాభివద్ధిలో టిపిటిఎఫ్ ధనవంతు కషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి సత్య కష్ణ, జిల్లా నాయకులు రామస్వామి, మండల అధ్యక్షులు కనకయ్య, ప్రధాన కార్యదర్శి పద్మా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రం, నాగరాజు, బైరయ్య, గోపాల్ రెడ్డి, లక్ష్మీ మండల నాయకులు శంకర్, శ్రీనివాస్, తిరుపతి, వెంకటయ్య యాదగిరి, లక్ష్మారెడ్డి, సునీత, కళా కిరణ్, నాగరాణి, లావణ్య, మాధవి స్రవంతి, ఎస్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చారు. గురువారం సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్‌తో కలిసి అప్పట్లో చదువుకున్న విద్యార్థులంతా ఏకమై తలా కొంత డబ్బులు సమకూర్చి తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల ఆవరణలో డయాస్ నిర్మాణానికి నిధులు కేటాయించారు. ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా డాష్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న విద్యార్థులను అభినందించారు.